POSTAL REG NO GDP-38/2017-2019

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

# బదర్

తెలుగు వార పత్రిక

The Weekly BADAR Qadian Telugu

సంపుటి 2

సంచిక 49

వార్షిక చందా 300/-రూ॥

www.akhbarbadrqadian.in

07 డిసెంబర్ 2017, 18 రబిఉల్ అవ్వల్ 1439 హి.ఖ, 07 ఫతహ్ 1396, హి.శ,

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగానే యున్నారు.

**(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ ఆయురారోగ్యము, ఉన్నత ఆశయాల సాధన, ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు కొనసాగించగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*

**అల్ హకమ్ మరియు అల్ బదర్ పత్రికలలో ప్రచురించబడిన ఈ భవిష్యవాణి తుకరిజు అస్సుదూరు ఇలల్ ఖుబూరి దీని అర్థం అల్లాహ్ తాలా నుండి ఈ విధముగా తెలుపబడింది. అనగా, తమ ఆధీనంలో ఉన్న మౌల్వీలకు గురువులుగా, ఉపాధ్యాయులుగా ఉంటూ, తమకు తాము ముఫ్తీలుగా భావించుకొను పంజాబ్‌లో గల ప్రముఖ మౌల్వీలందరు ఈ భవిష్యవాణి తరువాత సమాధుల వైపు పరుగెత్తెదరు.**

**ప్రవచనములు: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

96 వ నిదర్శనము: ఒకసారి లుదియానా రాజవంశీకులైన క్రీ॥శే॥ నవాబ్ అలి ముహమ్మద్ ఖాన్ గారి నుండి నాకు ఒక లేఖ వచ్చింది. అందులో వారు నా ఆధాయ మార్గాలు మూసుకుపోయాయి, కావున ఆ మార్గాలు మరల తెరసుకోవడం కోసం దుఆ చేయగలరని వ్రాసిరి. నేను దుఆ చేయగా ఆ మార్గాలు తెరవబడునని నాకు దైవవాణి ద్వార తెలపడం జరిగింది. నేను ఈ విషయాన్ని లేఖ ద్వారా వారికి పంపించాను. కేవలం రెండు మూడు రోజులలోనే వారి ఆధాయ మార్గాలు తెరుచుకున్నాయి, ఫలితముగా వారికి నాపై నమ్మకం కుదిరింది. మరొక సారి వారు తన గోప్యమైన విషయాల వాస్తవికతను తెలుసుకొనుటకు నా వద్దకు మరొక లేఖను పంపిరి. ఏ క్షణంలో వారు ఆ లేఖను పోస్ట్ బాక్స్‌లో వేశారో అదే క్షణంలో దైవవాణి ద్వారా వారు వ్రాసిన అంశంను అల్లాహ్ తాలా నాకు తెలిపెను. అప్పుడు వెంటనే నేను ఏ మాత్రం ఆలస్యం చేయకుండా మీరు ఫలాన విషయంను గూర్చి నాకు లేఖ వ్రాసారు ఈ విషయం నాకు తెలిసింది అని నేను వారికి లేఖ వ్రాసాను. తరువాత వారి లేఖ నాకు అందినది. నా లేఖ వారికి అందినది, నా లేఖను చూసిన వారు ఇంతటి గోప్యమైన విషయం వారికి ముందుగానే ఎలా తెలిసింది అని ఆశ్చర్యపోయిరి. ఎందుకనగా నా ఈ గోప్యమైన అంశం గూర్చి మరేవరికి తెలియదు. ఫలితముగా వారు నా కోసం తనను తాను సమర్పించుకొను అంతటి అభిమానంను, నమ్మకంను పెంచుకొనిరి. ఈ విధముగా వారు తన విషయ సూచిక అనే పుస్తకంలో ఈ రెండు విషయాలను పొందుపర్చిరి. ఈ పుస్తకం ఎల్లప్పుడు వారి వద్దనే ఉండేది. నేను పైన తెల్పినట్లుగా పటియాలకు వెళ్ళినప్పుడు వారి మంత్రిగారు సయ్యద్ ముహమ్మద్ హుస్సేన్ గారిని కలవడం జరిగింది. మంత్రిగారు మరియు నవాబ్ గారు నేను సంభాషిస్తున్న సమయంలో అనుకోకుండా నా అద్భుతమైన నిదర్శనములను గూర్చి ప్రస్తావించ సాగిరి. అప్పుడు నవాబ్ ఖాన్ గారు తన జేబులో నుండి ఒక చిన్న పుస్తకంను తీసి మంత్రి గారికి చదువుటకు ఇచ్చిరి. పైగా నా విశ్వాసం, నమ్మకంనకు పునాధి ఈ పుస్తకంలో పొందుపర్చుకున్న ఈ రెండు భవిష్యవాణులని కూడ నవాబ్ గారు తెల్పిరి. మరి కొంత కాలం తరువాత వారి మరణానికి ఒక రోజు ముందు నేను వారిని పరామర్శించుటకు లుదియానలో గల వారి ఇంటికి వెళ్ళగా వారు అర్షమొలల వ్యాధికి గురి అయ్యి చాలా బలహీనులైనారు. రక్తం చాలా వరకు ప్రవహించింది. ఆ సమయంలో కూడ వారు లేచి నిలబడిరి, తన గదిలోకి వెళ్ళి ఆ చిన్న పుస్తకమునే తీసుకవచ్చి నాకు అందిస్తూ, దీనిని మీకు బహుకరించుటకు నేను జాగ్రతగా దాచాను, దీనిని చూసిన ప్రతి సారి నాకు ఆనందము కల్గుతుందని తెల్పుచూ, వారు వ్రాసిన ఆ రెండు భవిష్యవాణులు కూడ ఎక్కడ ఉన్నాయో కూడ చూపిరి. చివరికి వారు అర్థ రాత్రిలో లేదా బహుశా అర్థ రాత్రి దాటిన తరువాత ఈ లోకంను విడిచి వెళ్ళిరి. **ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.** నేటి వరకు అది వారి గ్రంధాలయంలోనే ఉన్నదని నా నమ్మకం గలదు.

97వ నిదర్శనము: అల్ హకమ్ మరియు అల్ బదర్ పత్రికలలో ప్రచురించబడిన ఈ భవిష్యవాణి **తుకరిజు అస్సుదూరు ఇలల్ ఖుబూరి** దీని అర్థం అల్లాహ్ తాలా నుండి ఈ విధముగా తెలుపబడింది. అనగా, తమ ఆధీనంలో ఉన్న మౌల్వీలకు గురువులుగా, ఉపాధ్యాయులుగా ఉంటూ, తమకు తాము ముఫ్తీలుగా భావించుకొను పంజాబ్‌లో గల ప్రముఖ మౌల్వీలందరు ఈ భవిష్యవాణి తరువాత సమాధుల వైపు పరుగెత్తెదరు. మౌల్వీలందరు మరణించిన తరువాత చివరిగా ప్రముఖ మౌల్వీలకే తలమాణికముగా భావించుకునే మౌల్వీ నజీర్ హుస్సేన్ దిల్లీ వాలా ఈ ప్రపంచమును వీడి వెళ్ళిపోయెను. ఇతడు మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీకి గురువు, ఇతడే అందరి కన్నా ముందుగా నాపై అవిశ్వాసుడనే ఫత్వాను జారి చేసెను. అంతేగాకా మౌల్వీ అబూ సయిూద్ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ వ్రాసిన లేఖపై ఇలాంటి వ్యక్తి మార్గభ్రష్టుడు, ఇస్లాం నుండి బహిష్కృతుడు, ఇలాంటి వ్యక్తులను ముసల్మానుల సమాధులలో సమాధి చేయకూడదని నా గురించి వ్రాసెను. ఆ మౌల్వీ ఇలాంటి ఫత్వా జారి చేసి పంజాబ్ రాష్ట్రమంతయు నిప్పు రాజేసెను. ఫలితముగా వీరితో ఏ కొంచెం సన్నిహిత్యముగా ఉన్నా కూడ తమపై ఎక్కడ అవిశ్వాస ఫత్వా జారి అవుతుందో అని ప్రజలు నాతో చేయి కలుపుటకు కూడ భయపడేవారు. ఆ తరువాత మౌల్వీ గులాం దస్తగీర్ ఖసూరి అనే పండితుడు మక్కా ము అజ్జమా నుండి నాగూర్చి అవిశ్వాస తీర్మాణంను తెప్పించెను. అతడు కూడ చివరికి తన ఒకవైపు వాగ్వివాధం తరువాత ఈ ప్రపంచం నుండి వెళ్ళిపోయెను. విచారకరమైన విషయమేమనగా మక్కా వారు తమ ఫత్వాను రద్దు చేసుకొనుటకు ఈ మౌల్వీ గారి ఇట్టి మరణంను గూర్చి మక్కా వారికి ఎవరు ఎలాంటి సమాచారంను అందించలేదు. ఆ తరువాత లుదియాన ముఫ్తీగా పేరొందిన మౌల్వీ ముహమ్మద్, మౌల్వీ అబ్దుల్లాహ్, మౌల్వీ అబ్దుల్ అజీజ్ , ఇతడు అనేకసార్లు నాతో వాగ్వివాధం చేస్తూ **లానతుల్లాహి అలల్ కాజిబీన్** అని శాపంను కూడ కోరెను. ఇతడు కూడ ఈ భవిష్యవాణి తరువాత మరణించెను. ఆ తరువాత అమృత్‌సర్‌కు చెందిన ముఫ్తి మౌల్వీ రసూల్ బాబా కూడ ఈ ప్రపంచం నుండి వెళ్ళిపోయెను. అదే విధముగా పంజాబ్‌కు చెందిన అనేక మంది ముఫ్తీలు, భారతదేశానికి చెందిన ప్రముఖ ముఫ్తీలు మౌల్వీలు అందరు ఈ భవిష్యవాణి తరువాత పరలోకంనకు వెళ్ళిపోయిరి. వారందరి పేర్లు ఇక్కడ వ్రాసినచో అది కూడ ఒక పుస్తకంగా మారును. ఈ భవిష్యవాణి యొక్క సత్యతకు నిదర్శనముగా ఇక్కడ పేర్కొన్న వారు చాలునని భావించడం జరిగింది. ఒకవేళ ఎవరికైనా ఈ చిట్టాతో సంతృప్తి కలుగనిచో వారికి మేము పూర్తి చిట్టాను వ్రాసి ఇచ్చెదము.

**(హఖీఖతుల్ వహి, రూహాని ఖజాయిన్ సంపుటి 22, పుట 260)**

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**సంపాదకీయం:-**

## అల్లాహ్ వైపు ఆహ్వానితుని వెలుగులో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చరితము

ప్రియ పాఠకులారా! 1862 ఇంగ్లాండ్ ప్రధాని లార్డ్ పామర్‌స్టన్ ఒకసారి ఇలా అన్నారు. "మనమంతా తమ లక్ష్యాలలో ఐక్యంగా ఉన్నామని నేను భావిస్తున్నాను. క్రైస్తవ ధర్మ ప్రచారాన్ని సాధ్యమైనంతగా భారతదేశంలో వ్యాపింపచేయుట మన కర్తవ్యమే కాక లాభము కూడ ఉండెను.

**( the missions of the church missionary society and the church of England, zenana missionary society in the Punjab and Sindh. By Robert Clerk, M.A. Page No. 234-235, London, 1904).**

ప్రధాని పై ప్రకటనతో ఆంగ్లేయులు భారతదేశానికి ఎందుకు వచ్చారో స్పష్టమవుతున్నది. ఈ పరిస్థితుల్లో క్రైస్తవ ధర్మంతో తీవ్రంగా పోటీపడి శిలువ ఖండన ప్రచార విధిని వారు (అ) నిర్వర్తించినారు. వారు 1846-67 మధ్య కాలంలో ఉద్యోగ నిమిత్తం సియాల్ కోట్‌లో ఉన్నారు. అక్కడ కూడా ఇస్లాం ప్రచారం పట్ల ఉత్సాహాన్ని కనబరిచిరి. ముఖ్యంగా స్కాబ్ మిషన్ పాస్టర్ బట్లర్‌తో తమరికి వాదనలు జరిగేవి.

వారు (అ.స) 20, మే 1891లో పాస్టర్‌కు పోటీగా ఒక ప్రకటనను విడుదల చేసిరి. "హజ్రత్ మసీహ్ బిన్ మర్యమ్ (అ.స) మరణించినాడని అల్లాహ్ తాలా నాకు తెలిపెను. అందుకు అనేక ఆధారాలు నా వద్ద కలవు. ఈ ప్రకటనతో పాస్టర్స్‌ను చర్చలకు ఆహ్వానించినారు. కానీ ఏ పాస్టర్ వారికి పోటీ రాలేదు.

అదేవిధంగా "అయినా కమాలాత్ ఇస్లాం" పుస్తకంలోని ఒక ఉత్తరములో విక్టోరియా రాణిని ఇస్లాంలోకి ఆహ్వానిస్తూ ఇట్లు వ్రాసిరి. ఓ భూ అధికారిణి "అస్లమీ తస్లిమీన్" అనగా ఓ రాణి ముసల్మాన్ అగుము. మీ రాజ్యము రక్షింపబడుతుంది. ఈ ఉత్తరం అందుకుని రాణి గారు తమరికి కృతజ్ఞతా ఉత్తరము వ్రాసిరి. మరియు హుజూర్‌ను తన రచనలన్నిటిని పంపవలసినదిగా కోరిరి. రాణి గారికి జీవితపు చివరి దశలో ఇస్లాం పట్ల ప్రత్యేక ప్రేమ కలిగింది. మరియు ఆమె హజ్రత్ ముహమ్మద్ (స.అ.స)ను చాలా గౌరవించేవారు.

వారి ఈ మహోన్నత కార్యముపై బహవల్‌పూర్ పూర్వ అధికారి హజ్రత్ ఖ్వాజా గులామ్ ఫరీద్ సాహెబ్ ఆఫ్ చాచడ్వా షరీఫ్ వీరిపై సంపూర్ణ విశ్వాసాన్ని వ్యక్తం చేస్తూ ఇట్లు పేర్కొన్నారు. "వారు (అ) ఇస్లాం ధర్మ రక్షణకై ఎంతగా పోరాడారంటే విక్టోరియా రాణికి కూడా ఇస్లాం సందేశం పంపినారు. ఇస్లాం ఏకత్వ వాదాన్ని నిలుపుటకై వారు నిరంతరం కృషి చేసినారు"

(తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 1, పుట 476)

వారు క్రైస్తవులతో అమృతసర్‌లో ఒక నిర్ణయాత్మక చర్చలు జరిపిరి. దాని సమాధానాన్ని ఇంగ్లాండ్‌లోనూ వినిపించిరి. 1894 పాస్టర్ల విశ్వ సమ్మేళనములో లార్డ్ బిషప్ ఆఫ్ గ్లోస్టర్ రియూరెండ్ చార్లెస్ ఏలీకోట్ తీవ్ర ఆవేదనను వ్యక్తం చేస్తూ ఇలా పేర్కొన్నారు. "ఈ నూతన ఇస్లాం వల్ల ముహమ్మద్ (స.అ.స) పూర్వ వైభవము వచ్చుచున్నది. అంతేకాదు ఈ నూతన ఇస్లాం తన విశిష్టతలో నష్ట నివారిణియే కాక ఇతరులను కూడా ముట్టడించే శక్తి కలిగి ఉన్నది. విచారమేమనగా మనలోనూ కొందరు దీనిపట్ల ఆకర్షితులవుతున్నారు.

అనగా యూరవ్ వాసులు కూడా ఇటువైపు వస్తున్నారు. మృతులలోనూ సజీవుల వలె నాడి మళ్ళీ కొట్టుకుంటున్నది. వివేకవంతులు త్రిత్వానికి ఇక సెలవంటున్నారు. మరలా ఏకత్వ చెలిమికై ప్రాణమిస్తున్నారు.

పాఠకులారా! వీరి ఆహ్వానం ఎవరికైతే ఇప్పటికి అందలేదో లేదా వేల నిదర్శనాలు చూచి కూడా ఈ అల్లాహ్ వైపు ఆహ్వానితుడిని విశ్వసించలేదో అట్టివారిని హెచ్చరిస్తూ వారు ఇట్లు సెలవిచ్చారు. "ఓ వివేకులారా ! నా కార్యాలతో నన్ను గుర్తించుము. ఖుదా తాలా బలపరుచూ వారితో బహిర్గతమగు కార్యాలు చిహ్నాలు నాతో బహిర్గతము కానిచో నన్ను స్వీకరించకుము. కానీ అటువంటివి బహిర్గతమైనచో బుద్ధి పూర్వకముగా తమను తాము నాశనం చేసుకొనకుము. అనుమానాలు వీడుము. సంశయాన్ని వదిలివేయుము. ఎందుకనగా ఒక పవిత్రుడిని దూషించుట వలన ఆకాశము ఎరుపెక్కుటను మీరు చూచుటలేదు. మరియు దైవదూతల నుండి కనుల నుండి రక్తము కారుట మీకు కనిపించుట లేదు. ఖుదా తాలా ఆవేశం, ఆగ్రహంతో కలదు. ఇది అర్థం చేసుకొను మేథస్సు ఎక్కడ ఉంది ? సందర్భాన్ని గుర్తించు కనులు ఎక్కడ కలవు ? ఆకాశముపై ఒక ఆజ్ఞ వ్రాయబడింది. మీరు దీని పట్ల అయిష్టంతో కలరా ? ఇలా ఎందుకు చేశావని గౌరవ ప్రభువుని ప్రశ్నింతురా ? ఓ అవివేక మానవుడా ! పిడుగు ముందు నిలుచుట నీకు మంచిది కాదు. వెనక్కి రమ్ము.

**(సిరాజ్ మునీర్ పుట 6, 7)**

అనగా ప్రజలారా ఇటురండి. ఇక్కడే దైవకాంతిని పొందెదరు. ఇదే మీకు సంతృప్తినిచ్చునని తెలిపినాను.

చివరిగా సయ్యద్‌నా హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అల్‌ఖామిస్ (అ.త) గారి ఒక ఉపదేశాన్ని ప్రవేశపెట్టి నా ఈ ఉపన్యాసాన్ని ముగిస్తాను. 10, మే, 2013 ఖుత్బాలో హుజూర్ అయ్యదుల్లాహు తాలా ఇలా తెలిపిరి. "ప్రపంచాన్ని ఏకత్వ వాదంపై నిలుపుటకు ఒకే ధర్మంపై ఏకం చేయుటకు ఏఏ అంశాలు దోహదం చేస్తాయో అందులో ఒకటి ప్రచారము మరియు అల్లాహ్ తాలా సందేశం చేరవేయుట. రెండవది మన ప్రవర్తనను ఉన్నత స్థాయికి చేర్చుట. మూడవది దుఆలతో అల్లాహ్ తాలా సహాయాన్ని కోరుట. నేడు తమను తాము హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ.స) కు చెందిన వారను ప్రతి వ్యక్తి, ప్రతీ అహ్మది ఈ విధిని అర్థం చేసుకోవాలి. తద్వారానే ఏ లక్ష్యానికైతే హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ.స) పంపబడ్డారో దానిని అందుకోగలము" అల్లాహ్ తాలా మనలందరికి అల్లాహ్‌వైపు ఆహ్వాన మహత్తర కార్యాన్ని నిర్వర్తించు భాగ్యాన్ని ప్రసాదించుగాక!

(ఆమీన్.)

---

**123వ జల్సా సాలానా ఖాదియాన్**

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 123వ జల్సా సాలాన ఖాదియాన్ కొరకు **29, 30, 31 డిసెంబర్ 2017 ( శుక్ర, శని, ఆది వారాలు)** తేదీలను నిర్ధారించిరి, కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్థనలు చేయుచు ఈ శుభకరమైన జల్సాలలో పాల్గొనుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించు గాకా! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు ప్రార్థనలు చేయగలరు. జజాకుముల్లాహ్.

**( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఖాదియాన్)**

# జుమా ప్రసంగము

అల్లాహ్ తాలా ఈ సూక్తిలో ప్రస్తావించిన అంశమును కేవలం అల్లాహ్ తాలా మార్గములో త్యాగాలు చేయు విశ్వాసులే సరిగా అర్థం చేసుకోగలరు. ఈ అంశమును గూర్చిన అవగాహనను అందరి కన్న ఎక్కువగా ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అనుచరులే కల్గిఉండిరి. వారు తమ ధనమును, తమ ప్రాణమును, తమ సమయమును ధర్మము కొరకు త్యాగము చేసిరి. అత్యంత ప్రీతికరమైన పుణ్యమును వారే వాస్తవరీతిలో అర్థము చేసుకొనిరి. అనగా సత్కర్మలలో అత్యంత ఉత్తమమైన ప్రామాణిక స్థాయిని వారు గ్రహించి దానిని పొందుటకు ప్రయత్నించారు. అది నిష్టాపరత యొక్క ఉన్నతమైన స్థానము. సత్ప్రవర్తనల గొప్ప స్థాయి. ధన త్యాగము చేయువారికి కూడ ఇదొక అరుదైన స్థానము. అల్లాహ్ తాలా ప్రీతిని పొందుటకు ఇదొక గొప్ప స్థాయి. ఒక కథనములో ఇలా గలదు. ఈ సూక్తి అవతరించినప్పుడు హజ్రత్ అబూ తల్హా రజియల్లాహు అనుహు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి ఇట్లు వేడుకొనిరి. ఓ దైవ ప్రవక్త! నా ఆస్తులలో బెరహా అను తోట గలదు, అది మస్జిద్ నబ్వీకి చాల దగ్గరిలో గలదు. నా అస్తులలో అన్నిటి కన్న ఎక్కువ ఇష్టమైనది నాకొక తోట గలదు. నేడు దానిని నేను దైవ మార్గంలో అంకితం చేయదలచితిని.

హజ్రత్ అబూబకర్ రజియల్లాహు అనుహు చూపిన ఈ స్ఫూర్తి, ప్రామాణికమునే ఆ తరువాత హజ్రత్ ఉమర్ రజియల్లాహు తాలా అనుహా చూపించిరి. అందుకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పిరి: హజ్రత్ అబూబకర్ (ర) తన ఇంట్లో ఉన్న సామాగ్రినంతయు తీసుకవచ్చెను. హజ్రత్ ఉమర్ (ర) తమ ఇంట్లో గల సగ భాగమును తీసుకవచ్చెను. ఆ విధముగా మిగిలిన సహాబాలు అందరు తమ తమ శక్తి సామర్థ్యములకు అనుగుణముగా త్యాగాలు చేసినారు.

సాంప్రదాయం ప్రకారం నవంబర్‌లో తహ్రీకే జదీద్ నూతన సంవత్సర ప్రకటణ వెలువడుతుంది. కావున నేడు నేను తహ్రీకే జదీద్ యొక్క 84వ సంవత్సరపు ఆరంభమును ప్రకటిస్తున్నాను. గత సంవత్సరపు కొన్ని విషయాలను కూడ నేను వివరించెదను. తహ్రీకే జదీద్ యొక్క 83వ సంవత్సరము ముగిసిపోయి 84వ సంవత్సరము నేను ముందుగా తెల్పినట్లుగా నవంబర్ ఒకటవ తేది నుండి ప్రారంభమగును. ఇప్పటి వరకు అందిన నివేదికల ప్రకారం తహ్రీకే జదీద్ ఆర్థిక త్యాగాలలో ఒక కోటి 25 లక్షల 80వేల పౌండ్లను త్యాగము చేయు అనుగ్రహము జమాఅత్ సభ్యులకు లభించెను. అల్ హంద్‌లిల్లాహ్. గత సంవత్సరముతో పోల్చి చూసినచో అల్లాహ్ తాలా అనుగ్రహము వలన 15 లక్షల 43 వేల పౌండ్లు అధికం.

భారతదేశంలోని మొదటి పది జమాఅత్ (రాష్ట్రాల వారిగా) లు ఈ విధముగా గలవు. కేరళ, కర్నాటక, జమ్మూ కాశ్మీర్, తెలంగాణ, తమిళనాడు, ఒడిశా, పంజాబ్, బెంగాల్, డిల్లి, మహారాష్ట్ర. పది పెద్ద జమాఅత్‌ల దృష్ట్యా కాలికట్ కేరళ, పత్తాపిరియమ్ (కేరళ), ఖాదియాన్ (పంజాబ్). హైద్రాబాద్ (తెలంగాణ), కలకత్తా (బెంగాల్) కెన్నానూర్ టౌన్, ఫైంగాడి, మాథోటమ్, కరులాయి.

నేను మరొక ఉద్యమము మరియు ప్రకటణ గూర్చి మీకు తెలుపదలచితిని. ఈ ప్రకటణ స్థోమత గల యు.కే వాసులకోసం ప్రత్యేకముగా, ప్రపంచ అహ్మదీయుల కోసం పుణ్యఫల దాయునిగా ఉండును. ఆ ప్రకటణ ఏమిటనగా మస్జిద్ బైఅతుల్ ఫుతుహ్ యొక్క కాలిపోయిన భాగంను పునర్ నిర్మించాలనే విషయంను గూర్చి ఈ ప్రకటణ చేయుచున్నాను.

**సయ్యద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 03 నవంబర్ 2017 (03 నభువ్వత్ 1396 హి.ష) తేదీన బైఅతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ ۔ بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِينَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّينِ ۔
إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِينُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ ۔
صِرَاطَ الَّذِينَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ وَلَا الضَّالِّينَ ۔

అనగా అత్యంత ప్రీతికరమైన దానిని మీరు ధర్మ మార్గమున వినియోగించునంత వరకు పుణ్యమును పొందలేరు. మీరేది వినియోగించినను అల్లాహ్ దానిని నిశ్చయముగా బాగుగా ఎరుగును. (ఆలే ఇమ్రాన్: 93)

అల్లాహ్ తాలా ఈ సూక్తిలో ప్రస్తావించిన అంశమును కేవలం అల్లాహ్ తాలా మార్గములో త్యాగాలు చేయు విశ్వాసులే సరిగా అర్థం చేసుకోగలరు. ఈ అంశమును గూర్చిన అవగాహనను అందరి కన్న ఎక్కువగా ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అనుచరులే కల్గిఉండిరి. వారు తమ ధనమును, తమ ప్రాణమును, తమ సమయమును ధర్మము కొరకు త్యాగము చేసిరి. అత్యంత ప్రీతికరమైన పుణ్యమును వారే వాస్తవరీతిలో అర్థము చేసుకొనిరి. అనగా సత్కర్మలలో అత్యంత ఉత్తమమైన ప్రామాణిక స్థాయిని వారు గ్రహించి దానిని పొందుటకు ప్రయత్నించారు. అది నిష్టాపరత యొక్క ఉన్నతమైన స్థానము. సత్ప్రవర్తనల గొప్ప స్థాయి. ధన త్యాగము చేయువారికి కూడ ఇదొక అరుదైన స్థానము. అల్లాహ్ తాలా ప్రీతిని పొందుటకు ఇదొక గొప్ప స్థాయి. ఒక కథనములో ఇలా గలదు. ఈ సూక్తి అవతరించినప్పుడు హజ్రత్ అబూ తల్హా రజియల్లాహు అనుహు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి ఇట్లు వేడుకొనిరి. ఓ దైవ ప్రవక్త! నా ఆస్తులలో బెరహా అను తోట గలదు, అది మస్జిద్ నబ్వీకి చాల దగ్గరిలో గలదు. నా అస్తులలో అన్నిటి కన్న ఎక్కువ ఇష్టమైనది నాకొక తోట గలదు. నేడు దానిని నేను దైవ మార్గంలో అంకితం చేయదలచితిని.

(సహీ బుఖారి, కితాబు త్ఫసీరుల్ ఖుర్ఆన్ , బాబ్ లన్‌తానుల్ బిర్రా .......హదీస్ 4554)

ఇది అనుచర వర్గీయుల త్యాగాల ప్రామాణికము. నేడు కూడ అల్లాహ్ తాలా అనుగ్రహము వలన అన్ని రకాల త్యాగాల భావన అందరి కన్న ఎక్కువగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన దాసుడిని విశ్వసించే వారికే గలదు. అల్లాహ్ తాలా అనుగ్రహము వలన ఈ భావనను అందరికన్న ఎక్కువగా అహ్మదియులే ఆచరణరూపంలో చూపుతున్నారు. నేడు ప్రపంచములో ధనమును, విలాసవంతమైన సామాగ్రిని ప్రోగుచేసుకొను పరుగు పందెం కొనసాగుతుంది. కాని అహ్మదీయులలో అధికులు ధనమును, డబ్బును సంపాదించినప్పటికి వారికి ధన త్యాగాల వైపు శ్రద్ధ కనబర్చినప్పుడు వారు తమ ధనమును త్యాగమునకు సమర్పించెదరు. ఇదంతయు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం క్రమం తప్పకుండా మనకు ఇచ్చిన శిక్షణ ఫలితేమనని చెప్పవచ్చును. వివిధ సందర్భాలలో, వివిధ రకాలుగా, వివిధ ఉపదేశముల ద్వారా వారు మనకు ధన త్యాగపు ప్రాముఖ్యతను గూర్చి తెలియపర్చిరి. కావున ఒక సందర్భములో వారు ధన త్యాగమును గూర్చి తెల్పుచూ ఇట్లనిరి:

"ప్రపంచములో మానవుడు ధనమును అమితముగా ప్రేమించును. అందుకే స్వప్నంలో ఒక వ్యక్తి తన కాలేయమును తీసి మరొకరికి ఇచ్చినచో అది ధనమని స్వప్నార్థ శాస్త్రములో వ్రాసి ఉన్నది. అందుకోసమే స్వచ్ఛమైన నిష్టాపరత, నిజమైన విశ్వాసమును పొందుటకు **లన్ తనాలుల్ బిర్ర హత్తా తన్ఫికూ మిమ్మ తుహిబ్బూన్** అని తెలుపబడింది. అనగా అత్యంత ప్రీతికరమైన దానిని మీరు ధర్మ మార్గమున వినియోగించనంత వరకు పుణ్యమును పొందలేరు. ఎందుకనగా దైవ ప్రాణులతో సానుభూతితో, సత్ప్రవర్తనతో వ్యవహరించుటకు ధనమును అధికముగా ఖర్చు చేయవలసి ఉండును. మానవజాతి మరియు దైవ ప్రాణుల పట్ల సానుభూతిని ప్రదర్శించడం విశ్వాసంలో రెండవ భాగము అనిపించుకొనును. ఇది లేనిదే విశ్వాసం పరిపూర్ణం, పటిష్టతకు చేరుకోలేదు. మానవుడు త్యాగము చేయనిదే ఇతరులకు ఏ విధముగా ప్రయోజనం చేకూర్చగలడు. అందుకే ఈ సూక్తి **లన్ తనాలుల్ బిర్ర హత్తా తున్ఫికూ మిమ్మ తుహిబ్బూన్** లో ఈ త్యాగాన్ని గూర్చిన బోధనలు, మార్గదర్శకాలను బోధించడం జరిగింది. కావున ధనమును ఖర్చు చేయుట కూడ మానవుని అదృష్టముగా, నిస్వార్థతకు ప్రామాణికముగా, ప్రేరణగా చెప్పుకోవచ్చును. అబూబకర్ త్యాగ ప్రామాణికమును మనము చూసినచో ధర్మమునకు అవసరమున్నప్పుడు రసూలుల్లా సల్లల్లాహు అలైహి వసల్లం పిలుపునివ్వగా వారు తమ ఇంట్లో ఉన్న సామాగ్రియంతయు సమర్పించిరి. "

(మల్ఫూజాత్ సంపుటి 2, పుట 95-96ఎడిషన్ 1985).

హజ్రత్ అబూబకర్ రజియల్లాహు అనుహు చూపిన ఈ స్ఫూర్తి, ప్రామాణికమునే ఆ తరువాత హజ్రత్ ఉమర్ రజియల్లాహు తాలా అనుహ చూపించిరి. అందుకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పిరి: హజ్రత్ అబూబకర్ (ర) తన ఇంట్లో ఉన్న సామాగ్రినంతయు తీసుకవచ్చెను. హజ్రత్ ఉమర్ (ర) తమ ఇంట్లో గల సగ భాగమును తీసుకవచ్చెను. ఆ విధముగా మిగిలిన సహాబాలు అందరు తమ తమ శక్తి సామార్థ్యములకు అనుగుణముగా త్యాగాలు చేసినారు.

(మల్ఫూజాత్ సంపుటి 2, పుట 95. ఎడిషన్ 1985)

ఈ స్ఫూర్తిని, ఈ ప్రామాణికమును హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనలో ఏర్పర్చదలిచారు. నేను ముందుగా తెల్పినట్లు చాలా మంది అహ్మదియులు ఈ త్యాగాల ఉన్నత ప్రామాణికమును చేరుటకు ప్రయత్నించారు. వారు పవిత్ర ఖుర్ఆన్ మరియు హదీసులను అదే విధముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఉపదేశములను చదివినప్పుడు వారిలో మనము దైవ మార్గములో ఖర్చుచేసినప్పుడు వారి ధన, ప్రాణములలో శుభములను అందించుననే నమ్మకం కూడ కల్గుతుంది. మానవుడు తన ప్రియమైన వస్తువు దైవమార్గములో ఖర్చు చేసినప్పుడు నేను అతనికి రెట్టింపు చేసి ఇచ్చెదనని, ఆ రెట్టింపు కూడ 700ల రెట్లు అధికముగా, అంతకు మించిన రెట్టింపును ఇస్తానని అల్లాహ్ తాలాయే తెల్పినాడు. అలా అహ్మదియులు త్యాగాలు చేస్తున్నప్పుడు, అది కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలకు అనుగుణముగా ఖర్చు చేసిన పిదప, అల్లాహ్ తాలా తప్పకుండా రెట్టింపు చేసి ఇస్తాడు అనే నమ్మకం కల్గుతుంది. మనతో కూడ ఈ విధముగానే వ్యవహరించును. వారు (స) ఇలా తెల్పిరి: " తన కష్టార్జితంతో ఎవరైన ఒక్క ఖర్జూర పండును అల్లాహ్ మార్గంలో ఖర్చు చేసినచో అల్లాహ్ అట్టి ధానమునే స్వీకరించును. " ఇది గుర్తుంచుకోవలసిన ముఖ్యమైన విషయం. మోసం చేసి సంపాదించిన ధనమును అల్లాహ్ తాలా స్వీకరించడు. అల్లాహ్ తాలా కేవలం నీతివంతమైన సంపాదనతో చేయు ధానమునే స్వీకరించును. వారు (స) మరల ఇట్లు తెల్పిరి: "ఎవరైన కూడ తన కష్టార్జితంతో చేసిన ధానమును అది ఖర్జూర పండుకు సమానమైనను అల్లాహ్ తాలా దానిని స్వీకరించును. దానిని రెట్టింపు చేయును, మీతో ఎవరైన ఒక చిన్న దూడను పోషించినచో అది పెరిగి , పెద్దదై పశువుగా మారినట్లు గా చివరికి ఆ ధానము ఒక పర్వతం వలే పెరుగును."

(సహి బుఖారి, ఖితాబు జ్జకాత్ , బాబ్ సధ్ధతుమన్ కసబ తయ్యబ్.....1410)

నేటి కాలంలో మనం ఆ ఉల్లేఖనాలను చదివినప్పుడు, విన్నప్పుడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలను ఆలకించినప్పుడు అవి కేవలం పురాణ కథనాలుగా కాకుండా నేడు త్యాగాలు చేయువారు వాటి శుభములను పొందుతున్నారని, స్వీయ అనుభూతిని పొందుచున్నారని తెలుసుకొందురు. ఇలా త్యాగాలు చేయుచున్న వారి విశ్వాసము పెరుగును, వారి వనరులు కూడ రెట్టింపు అవును. అందుకు సంబంధించిన కొన్ని సంఘటనలను నేను మీ ముందు ప్రస్తావించెదను.

ఆఫ్రికా దేశంలోని కెమరూన్ ప్రాంతపు ముబల్లిఘ్ గారు ఇట్లు వ్రాసిరి: అబూబకర్ అను ముఅల్లిమ్ గారు వారికి ఇలా తెల్పిరి: "అబ్దుల్లాహ్ అనే ఒక అహ్మదియ్య యువకుడు గత కొన్ని సంవత్సరాలుగా నిరుద్యోగిగా జీవనం కొనసాగిస్తున్నాడు. వారు తన కుటుంబమును పోషించుకోలేని క్లిష్టమైనస్థితిలో ఉన్నాడు. ఆ పరిస్థితిలోనే ఒకరోజు వారు జుమా నమాజ్‌కు వచ్చిరి. జుమా నమాజ్ తరువాత తహ్‌రీకే జదీద్ కార్యదర్శి గారు చంద తహ్‌రీకే జదీద్‌ను గూర్చి ప్రకటణ చేసిరి. ఆ సమయంలో అబ్దుల్లాహ్ గారి జేబులో పదివేల ఫ్రాంక్ సీఫా ఉండెను. ఆ ప్రకటణ విన్న వెంటనే తన వద్దనున్న ధనమునంతయు తహ్‌రీకే జదీద్ చందాలో చెల్లించిరి. కొన్ని రోజుల తరువాత వారు మరల సెంటర్‌కు వచ్చిన తరువాత ఇలా తెల్పిరి: అల్లాహ్ తాలా నా చందాను స్వీకరించెను. ఒక వారం రోజులోనే ఒక ప్రైవేట్ కంపెని వారు నాకు ఉద్యోగము నిచ్చింది. పైగా నా జీతముగా నెలసరి ఒక లక్ష ఫ్రాంక్ ఫిసాను చెల్లించుటకు నిర్ణయించింది. జీతము నేను చెల్లించిన చందా కన్న పది రెట్లు ఎక్కువ. ఇది అల్లాహ్ తాలా యొక్క ప్రత్యేక అనుగ్రహము. కావున నేను నా మొదటి నెల జీతమును మరల చందా రూపంలో ఇచ్చుటకు ఇక్కడికి వచ్చాను అని తెల్పిరి. చూడండి వీరు పేదవారు. అయినా కూడ అల్లాహ్ తాలా వీరికి ఏ విధముగా అనుభవమును, శుభములను కల్పిస్తున్నాడో ఒక్కసారి ఆలోచించండి. ఇలాంటి మరొక ఉదా॥ గలదు.

ఆఫ్రికాకు చెందిన కాంగో బ్రాజీల్ దేశమునకు చెందిన దావూద్ అనే ఒక నూతన అహ్మదీయుడు ఆర్థిక ఇబ్బందులలో చిక్కుకున్నాడు. చివరికి ప్రతి శుక్రవారమైన ఒక్కసారి అహ్మదియ్య మస్జీద్‌కు రాగలని వారికి సూచించగా, వారు క్రమం తప్పకుండా జుమా నమాజ్‌కు రావడం ప్రారంభించిరి. ఒకరోజు జుమా తరువాత వ్యక్తిగత భేటిలో అతనికి ధన త్యాగపు ప్రాముఖ్యతను గూర్చి తెలియజేస్తూ, అల్లాహ్ తాలా మీకు ప్రసాధించిన దానిలో నుండి ఎంతో కొంత ధనమును దైవ మార్గములో ఖర్చు చేయుము, ఫలితముగా అల్లాహ్ తాలా మీకు ఆ ధనమును రెట్టింపు చేసి ఇచ్చును అని అవగాహణ కల్పించడం జరిగింది. న్యాయబద్ధమైన సంపాధనతో దైవ మార్గములో చేయు ఖర్చును అల్లాహ్ తాలా రెట్టింపు చేసి ఇచ్చెదనని వాగ్దానము చేసెను. ఈ విధానము వలన నీ ఆర్థిక సంక్షోభం దూరమై, ఆదాయ మార్గాలు తెరుచుకొనును అని అతనికి నచ్చజెప్పి అతనికి తిరుగు ప్రయాణం ఖర్చులు కూడ ఇచ్చాను అని ముబల్లిఘ్ గారు తెల్పిరి. ఒక వారం తరువాత మరల జుమా నమాజ్‌కు వచ్చినప్పుడు అతని ముఖం ఆనందంతో వెలిగిపోసాగెను. అందుకు కారణంను అడిగి తెలుసుకోగా, గత వారం జుమా నమాజ్‌లో వీరు చందాలను గూర్చి ప్రేరణ కల్పించినప్పుడు నేను జుమా నమాజ్ తరువాత మస్జిద్ నుండి బయటకు వెళ్ళుటకు ముందుగానే వంద ఫ్రాంక్ సీఫా చందాగా చెల్లించి వెళ్లితిని. చందా చెల్లించి నేను ఇంటికి చేరుకోగానే మా పొరుగు వారు ఒకరు నా ఇంటి ఆవరణంలో ఉన్న కట్టెలను కొనుగోలు చేయుటకు వచ్చెను. అతను ఆ కర్రలకు గాను నాలుగు వేల ఫ్రాంక్ సీఫా నా చేతిలో పెట్టి వెళ్ళేను. నేను చందా చెల్లించి

ఇంటికి చేరుకోగానే అల్లాహ్ తాలా నలభై రెట్లు పెంచి నాకు ప్రతిఫలమును అందించినందుకు చాలా సంతోషం కలిగెను.

అదే విధముగా తన్జానియా అమీర్ గారు కూడ ఇలా వ్రాసిరి: ఉబైద్ కూయీ గారు అనే ఒక నూతన అహ్మదియ్యుడు తన వృత్తాంతమును ఈ విధముగా తెలుపెను. నేనొక తాపి మేస్త్రిని, గత 5 నెలల నుండి నాకు ఎలాంటి కూలి పనులు దొరకడం లేదు. చాలా ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడినవి. భార్యపిల్లలు కూడ చాలా కష్టమును అనుభవిస్తుండిరి. ఒకరోజు ముఅల్లిమ్ గారు చందాల ప్రాముఖ్యతను గూర్చి వివరించిరి. ఆ సమయంలో నాకు ఇంకా బాధ కల్గింది. ఎందుకనగా ఆ సమయంలో నావద్ద కేవలం ఆ ఒక్కరోజుకు సరిపడా సరుకులు కొనుగోలు చేయుటకు కావలసినంత డబ్బు మాత్రమే జేబులో గలదు. దైవ మార్గములో చందా చెల్లించినచో అల్లాహ్ తాలా శుభము కల్గించునని ముఅల్లిమ్ గారు చెప్పినందున నేను ఆ నగదును చందాలో చెల్లించాలని నిర్ణయించుకొంటిని. కావున ఆ నిర్ణయము ప్రకారమే నేను చందా చెల్లించాను. అనంతరం నా పిల్లలు ఏమి భుజించుదురు అనే ఆలోచన నాకు కల్గింది. ఇలా నేను ఆలోచిస్తుండగానే ఒక చోట నిర్మాణ పనులు జరుగుచున్నాయని, వెంటనే అక్కడికి వెళ్ళి కొలతలు తీసుకోవాలని సమాచారం అందెను. ఆ తరువాత కూలీ క్రింద ముందస్తుగా నాకు కొంత నగదును కూడ ఇచ్చెను. గత 5 నెలలుగా నేను ఇబ్బందులను ఎదుర్కొనుచున్నాను. కాని దైవ మార్గములో నేను చందా ఇవ్వగానే శుభముల ద్వారములు తెరుచుకున్నవి. ఈ విషయంతో నేను చాలా ఆశ్చర్యమునకు గురి అయినాను. ఆ నాటి నుండి అనగా నేను చందా చెల్లించిన నాటి నుండి నా పరిస్థితులే మారిపోయాయి. ఇక ముందు నేను చందా చెల్లించుటలో ఎన్నడు వెనకాడను.” అల్లాహ్ తాలా నూతన అహ్మదీయులకు కూడ ఇలాంటి అనుభూతులను చూపిస్తుంటాడు.

ఆఫ్రికా ఖండములోని మాలి అనే దేశములో లాసీన అనే ఒక నూతన అహ్మదీయుడు ఉండేవాడు, వారికి మూడు, నాలుగు సంవత్సరాల క్రితం బైఅత్ చేయు అదృష్టం దక్కింది. అతడు తన సాధారణ ఆధాయముతో కూడ 500 ఫ్రాంక్ సీఫా చందాగా చెల్లించడం జరిగింది. అతడు ఇట్లు తెలిపెను. “జమాఅత్ అహ్మదియ్యలో చేరుటకు మరియు చందాలు చెల్లించుటకు ముందు నా వ్యాపారం సరిగా కొనసాగేది కాదు. కాని చందా చెల్లించిన పిదప దాని శుభముల వలన నా వ్యాపారము లాభధాయకముగా కొనసాగడం ప్రారంభించింది. ” ప్రస్తుతం అతడు వసియ్యత్ కూడ చేశాడు, (గతంలో అతడు తహ్రీకే జదీద్‌లో 500ల ఫ్రాంక్ సీఫాలు చందాగా చెల్లించాడు) కాని నేడు అతడు నెలకు 35000ల ఫ్రాంక్ సీఫాలు చందగా చెల్లిస్తున్నాడు. అతని అహ్మదియేతర ముస్లిం బంధువులు అతని వ్యాపారంను చూసి బహుశ జమాఅత్ అతనికి ఆర్థిక సహాయం చేస్తున్నదని భావిస్తున్నారు.

ఫ్రాన్స్ నుండి మరొక నూతన అహ్మదీయుడు హంజాగారు ఇట్లు వ్రాసిరి: బైఅత్ చేసిన తరువాత నాకు జమాఅత్ యొక్క చందా వ్యవస్థ గురించి తెలిసినప్పుడు నా ఆర్థిక పరిస్థితిని చూసుకున్నచో చాలా బలహీనముగా కనిపించసాగినవి. నా వద్ద చందా చెల్లించుటకు కూడ ఏ మాత్రం డబ్బు లేకుండెను. కాని చందా చెల్లించడం ద్వారా ఎన్నో శుభములు కలుగుతాయని, బదులుగా అల్లాహ్ తాలా ఎన్నో రెట్లు అధికముగా పెంచి తిరిగి ఇచ్చునని నా అహ్మదియ్య మిత్రులు కొందరు తెల్పిరి. ఆ సమయంలో నా వద్ద కేవలం 60 యూరోలు మాత్రమే ఉండెను. వాటిని దైవ మార్గములో చందాగా చెల్లించెదనని నేను నిర్ణయించుకుంటిని. ఆ తరువాత విషయంను గూర్చి తరువాత ఆలోచించెదమని భావించుకొంటిని. మరల వారిట్లు అనిరి: నేను చెందా చెల్లించి కేవలం కొన్ని రోజులు కూడ గడవకుండానే నా బ్యాంక్ స్టేట్‌మెంట్ మా ఇంటికి వచ్చినది. దానిని పరిశీలించి చూడగా ఎక్కడి నుండో నా బ్యాంక్ అకౌంట్‌లోకి 600 యూరోలు వచ్చినట్లు గమనించాను. ఈ విషయంపై అన్వేషించిగా ప్రభుత్వం నాకు గతంలో 600 యూరోలు ఇవ్వవలసి ఉండెను. కాని రికార్డులో నమోదు కానందున ఆలస్యమైనదని తెలిసినది. ఈ విధముగా నేను చందాలో చెల్లించిన నగదు కన్న ఎన్నో రెట్లు అధికముగా అల్లాహ్ తాలా పెంచి నా ఊహకందని విధముగా నాకు తిరిగి ఇచ్చెను.

తన్జానియా అమీర్ గారు మరల ఇట్లు వ్రాసిరి: “డొడోమ ప్రాంతానికి చెందిన అహ్మద్ సాని గారు వసియ్యత్ కూడ చేశారు. వారు తన చందా వాగ్దానముగా 50వేల షిలాంగ్ వ్రాయించిరి. పైగ తన వాగ్దానమును తొలి రోజులలోనే చెల్లించెను. గత నెల వారు నన్ను స్వప్నంలో చూసిరి, ఆ స్వప్నంలో నేను వారి ఇంటికి వెళ్లాను, ఆ తరువాత నీవు భూమిలో నుండి బంగారమును వెలికి తీయుదువా? అని నేను అతనిని ప్రశ్నించగా , అవును కాని నా ఈ వృత్తి సరిగా నడవడం లేదని అతడు నాకు సమాధానం ఇచ్చెను. అందుకు నేను అతని వైపు చూశాను, ఇంతలో ఎక్కడి నుండో తహ్రీకే జదీద్ చందా వాగ్దానమును పెంచుము అని శబ్దము వినిపించెను. సాని గారు ఆయుర్వేద మందులను కూడ తయారు చేస్తారు, ఇందులో వారికి చాలా ప్రావీణ్యం గలదు. మరల వారిట్లు తెల్పిరి: ఈ స్వప్నం తరువాత అల్లాహ్ తాలా వారి హస్తములో అసాధరణమైన స్వస్థతను ప్రసాదించెను. గత నెల నుండి వారి వద్దకు చాలా దూరం నుండి వైద్యం కోసం ప్రజలు వస్తున్నారు. ఆధాయం కూడ అసాధరణముగా వృద్ధి చెందినది. మరల ఇట్లనిరి: ఆ స్వప్నం తరువాత అతను గల నెలలో నాలుగు లక్షల ఇరవై ఏడు వేల షిలాంగ్‌లను చందా తహ్రీకే జదీద్‌లో చెల్లించెను. ప్రస్తుతం ఆ ప్రాంతములో వారే అందరి కన్న ఎక్కువగా చందా చెల్లించేవారు.

భారతదేశంలోని బెంగళూర్‌లో ఒక విధేయుడైన నవ యువకుడు నిరుద్యోగిగా ఉండెను. ఉద్యోగము లేనందున నెల వారి తమ ఇంటి ఖజన్తును కూడ చెల్లించలేక పోవుచుండిరి. తహ్రీకే జదీద్ ఇన్స్‌పెక్టర్ గారు ఇట్లు తెల్పిరి: నేను వారింటికి వెళ్లితిని, కాని తహ్రీకే జదీద్ కార్యదర్శి వారి పరిస్థితులను గూర్చి నాకు తెలిపినందున నేను మౌనం పాటిస్తూ కూర్చొని ఉంటిని. కాని వారే మీరు నాతో ఏదో మాట్లాడ దలుచుకున్నారు, అదేమిటి అని స్వయముగా నన్ను ప్రశ్నించెను. అందుకు నాకు మీ పరిస్థితులను గూర్చి పూర్తిగా తెలియనందున తహ్రీకే జదీద్ లో ఒక లక్ష రూపాయలను చందాగా వాగ్దానం వ్రాయించాలని నేను ఆలోచించాను. కాని నాకు ఇప్పుడు మీ పరిస్థితులను గూర్చి తెలిసింది. కావున నేను మౌనం పాటించితిని. ప్రస్తుతం మీరు మీ స్థోమత ప్రకారం చందా వ్రాయించండి అని సమాధానం ఇచ్చాను. అందుకు వారు నాకు అల్లాహ్‌పై పూర్తి విశ్వాసం ఉన్నది. నేను నా వాగ్దానమును ఇన్శా అల్లాహ్ తప్పకుండ నెరవేర్చుదను. కావున మీరు లక్ష రూపాయాలను చందాగా వ్రాసుకోండి అని సమాధానం ఇచ్చిరి. ఆ తరువాత కొన్ని రోజులకే అల్లాహ్ తాలా అనినిని కరుణించెను. మరల అతనికి ఒక మంచి ఉద్యోగం వచ్చింది. గత సంవత్సరపు చందాతో పాటు ఈ సంవత్సరపు చందాను కూడ వారు పూర్తిగా చెల్లించిరి.

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None
మస్రూర్ హొటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

SEELIN®
TYRE SAFETY SYSTEM
R. Subba Rao
Telengana Distributor
Mob : 9949412352
9492707352
Prevent Punctures For Tyres with Tubes and Tubeless
RS TRADERS
Office : Flat No G-5, Manikanta Paradise
Dwarakanagar, Boduppi, Rangareddy, Telangana - 500 092
E-mail: seelinhyd@gmail.com website: www.seelin.in

మాయూటి అనే ఒక ద్వీపము గలదు, అది అతి పేద దేశముగా గుర్తింపు పొందింది. అక్కడి ప్రజలు కూరగాయలు సాగుచేసి వాటిని అమ్ముకుంటు తమ జీవితంను అతికష్టముగా కొనసాగిస్తున్నారు. అక్కడి నుండి మన ముబల్లిఘ్ గారు ఈ విధముగా వ్రాసిరి: “ రాబీన్ గారు అనే మన అహ్మదియ్య మిత్రుడు ఒకరు మోటర్ సైకిల్ దుకాణంలో పని చేస్తుంటాడు. అక్కడి అహ్మదీయులలో అందరి కన్న ఎక్కువ చందాను వారే చెల్లిస్తున్నారు. వారు ఇలా తెలియపర్చిరి. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటనగా నేను ఎంత చెందా చెల్లించిన నెల చివరికి అది రెట్టింపై నా వద్దకు చేరుతుంది. ఒకరోజు వారి భార్య మీరు ఇంత పెద్ద మొత్తంలో చందా ఎందుకు చెల్లింస్తున్నారు అని వారిని ప్రశ్నించెను. అందుకు వారు అల్లాహ్ తాలా నేను ఇచ్చిన చందాను రెట్టింపు చేసి ఇస్తున్నందున నేను ఇంత పెద్ద మొత్తములో చందా చెల్లించుతున్నాని సమాధానం ఇచ్చిరి. ఆ తరువాత వారు వారి శ్రీమతి ముందే కొంత డబ్బును చందాగా చెల్లిస్తూ, నెల చివరి వరకు ఇందుకు రెట్టింపు డబ్బు తిరిగి వచ్చును చూడుమని చెప్పెను. చివరికి అలానే జరిగింది. చివరికి దుకాణం యజమాని కార్మికులందరికి ప్రోత్సహకంగా కొంత డబ్బును అధనంగా ఇచ్చెను. ఈ విధముగా విరికి ప్రోత్సహకముగా లభించిన డబ్బు వారు చెల్లించిన చందాకు రెట్టింపు నగదు. ఈ విధముగా వారు అల్లాహ్ తాలా అనుగ్రహముతో రోజు రోజుకు చందాను పెంచుకుంటు పోవుచున్నారు.

కెనడా అమీర్ గారు ఇలా వ్రాసిరి: లజ్నా ఇమాఅల్లాహ్ కు చెందిన తహ్రీకే జదీద్ కార్యదర్శి గారు కెనడా మహిళలకు, హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు అనుహు గారు తహ్రీకే జదీద్ ప్రారంభిస్తున్నప్పుడు చేసిన ఉపదేశానుసారం తమ నెలసరి ఆధాయంలో సగం లేదా ఒక నెల ఆధాయము నంతయు తహ్రీకే జదీద్ కు చందా రూపకంలో చెల్లించమని ప్రోత్సహించిరి. ఫలితముగా పార్ట్ టైమ్ ఉద్యోగం చేయుచున్న ఒక సోదరి తనకు పూర్తి టైం ఉద్యోగం లభించినచో ఒకనెల జీతమంతయు చందాలో చెల్లించెదనని ఆకాంక్ష ఉన్నందున వారికి పూర్తి టైం ఉద్యోగం లభించింది, నెలకు 5000 డాలర్లు జీతముగా నిర్ణయించబడెను. వారు ఆ జీతమునంతయు తహ్రీకే జదీద్ చందాలో చెల్లించిరి. ఇలాంటి ఉదాహరణలు అనేకము గలవు.

అల్లావ్ తాలా కృపానుసారం అహ్మదియ్య జమాఅత్ స్థాపించబడినప్పటి నుండి నేటి వరకు ఎంతో మంది స్వచ్ఛత గల అహ్మదీయులు వారు పూర్వపు అహ్మదీయులైనను, నూతన అహ్మదీయులైనను, లేదా ఇప్పుడిప్పుడే జమాఅత్ శిక్షణను నేర్చుకుంటున్న అహ్మదీయులైనను అల్లాహ్ తాలా వాగ్దానం మరియు వ్యవహారముల అనుభూతిని ప్రతి ఒక్కరు పొందినారు. వారిలోని త్యాగ స్పూర్తిని నేను మీముందు ప్రస్తావించాను. నేటి కాలంలో ఆర్థిక త్యాగాలలో కూడ అహ్మదియ్య జమాఅత్‌యే ఒక ప్రత్యేక స్థానంను సంతరించుకొన్నది. నేటి కాలం ఇస్లాం ప్రచారాన్ని పరిపూర్ణం చేయు కాలమని, ఇందుకై అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను అవతరింపజేసినాడనే విషయం అహ్మదీయులలో అధికులు తెలుసు. ఈ కార్యం పవిత్ర ఖుర్‌ఆన్‌ను మరియు దాని అనువాదమును వివిధ భాషలలో ప్రచురించడం ద్వారా నెరవేరుచున్నది. అదే విధముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి పుస్తకాల ప్రచురణ, లిటరేచర్ ముద్రించడం ద్వార పూర్తి అవుచున్నది. మస్జిద్‌లను నిర్మించి, మిషన్ హౌజ్‌లను ఏర్పాటు చేయడం ద్వార, ధార్మిక విద్యా కేంద్రాలను స్థాపించడం ద్వార నెరవేరుచున్నది. నేడు ఆసియా ఖండంలో, యూరప్‌లో, ఆఫ్రికా ఖండంలో, ఉత్తర అమెరికాలో మరియు ఇండోనేషియాలో కూడ జమాఅలను ఏర్పాటు చేయడమైనది. ఇక్కడి నుండి విద్యభ్యాసం పూర్తి చేసుకొని వెళ్లిన ముబల్లిఘ్‌లు, మురబ్బీలు ఇస్లాం ప్రచార కార్యక్రమాలలో నిమగ్నమై ఉన్నారు. ఈ విషయాలన్ని అహ్మదీయులకు తెలిసినప్పుడు, వీటిని నెరవేర్చుటకు ధన త్యాగము చేయవలసి ఉండునని వారికి అవగాహన కల్పించినప్పుడు వారు తపప్పకుండా ధన త్యాగాలలో కూడ ముందుకు వచ్చెదరు. అంతేగాకా మానవజాతి పట్ల సానుభూతి చూపడం కూడ విశ్వాస సూత్రంలోని ఒక భాగమేనని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనకు బోధించిరి. ఈ సానుభూతిని చూపడం కొరకు పాఠశాలలను, ఆసుపత్రీలను కూడ ఏర్పాటు చేయవలసి ఉండును. ఇవియే గాకా వివిధ ప్రాంతాలలో సహాయక చర్యల వ్యవస్తను కూడ ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమములన్నియు కేవలం స్వచ్ఛత గల అహ్మదీయుల త్యాగాల వలనే సాధ్యమవుచున్నాయి. వారి త్యాగాలకు ప్రతిఫలంను ఇన్షా అల్లాహ్ తాలా, ఈ ప్రపంచములో మరియు పరలోకంలో కూడ అల్లాహ్ తాలా నిచ్చును అనే విశ్వాసంను కూడ ఈ త్యాగాలు చేయువారు కల్గి ఉన్నారు. కాని ఎక్కడైన ఏదైన లోటు ఉన్నచో అది కేవలం నిర్వాహకుల వద్దనే గలదని వారు ప్రత్యేక శ్రద్ధను కనబర్చినచో ఆ లోటు కూడ పూర్తి అవును అని తెలియుచున్నది. ఒకవేళ వారు శ్రద్ధ చూపినచో అహ్మదీయులకు కూడ ఆసక్తి పెరుగుతుంది. శ్రద్ధను కనబర్చు విషయంను గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక సందర్భమున ఇలా తెల్పిరి:

“మన జమాఅత్ నిర్వాహణకు చందాల ఆవశ్యకత గలదని ఇప్పటి వరకు కూడ జమాఅత్ సభ్యులకు తెలియజేయలేదని నేను ఊహిస్తున్నాను. అధికులు బైఅత్ చేసి రోదించుకుంటు వెళ్ళుతారు, ఒకవేళ వారికి చందా ప్రాముఖ్యతను గూర్చి తెలియజేసినచో వారు తప్పకుండా చందాలు చెల్లించెదరు. కాని వారికి తెలియజేయవలసి ఉన్నది. ఆర్థికంగా వెనుకబడిన సోదరులను కూడ చందా వ్యవస్థలో భాగస్వాములను చేయుము. ”

(మల్ఫూజాత్ సంపుటి 6, పుట 41, ముద్రణ 1985, ప్రచురణ లండన్)

ఈ విషయంను నేడు కూడ ఆచరించవలసి ఉన్నదని నేను


Fazal Homeo Clinic
Dr.K.Mahboob Saheb Cell: 9849243948
M.Sc.D.H.Sc,L.L.B.
CONSULTANT HOMEOPATH
Cpecialist in the Treatment of Chronic Diseases,
Kidney Stones, Fits, Mental Diseases.
20-2-624/K, Maruthi Nagar, Korlagunta, TIRUPATI



## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوۡ تَقَوَّلَ عَلَيۡنَا بَعۡضَ الۡاَقَاوِيۡلِ۔ لَاَخَذۡنَا مِنۡهُ بِالۡيَمِيۡنِ۔ ثُمَّ لَقَطَعۡنَا مِنۡهُ الۡوَتِيۡنَ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్దీ మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

“అల్లాహ్ ప్రమాణము”

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

email: javidashu123@gmail.com
Mobile:98663 58609,75693 58609
Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027

తెలియజేయుచున్నాను. శ్రద్ధ చూపించినప్పుడే ప్రజలలో ఆసక్తి పెరుగుతుంది. ఈ క్రమంలోనే నేను తహ్రీకే జదీద్ మరియు వఖ్ఫే జదీద్ చందా చెల్లించువారి సంఖ్యను పెంచగలరని ఆదేశించిన పిదపయే వారి సంఖ్య గణనీయముగా పెరిగింది. ఈ విధముగా అహ్మదీయ్య బాలబాలికలలో కూడ త్యాగ స్ఫూర్తి గలదనే విషయం కూడ మనకు ఎంతో స్పష్టముగా అర్థమవుచున్నది.

అదే విధముగా కెన్యా దేశానికి చెందిన నికోరో జమాఅత్ అధ్యక్షులు మరియు ప్రస్థుతం కెన్యా డిపెన్స్ ఫోర్స్‌లో సర్జన్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నటు వంటి అబూబకర్ కేబి గారిని గూర్చి కెన్యా మురబ్బి గారు ఇలా వ్రాసిరి: " వీరు చాలా విధయుత గల అహ్మదీయులు. మస్జిద్ నుండి చాలా దూరంలో గల వీరి సైనిక స్థావరం నుండి ప్రతి శుక్రవారం జుమా నమాజ్‌కు వస్తుంటారు. అంతేగాకా వారితో పాటు వారి ముగ్గురు కుమార్తేలను కూడ తీసుకరావడనికి ప్రయత్నిస్తుంటారు. అప్పుడప్పుడు వారు ఆ ముగ్గురు కూడ జుమా నమాజ్‌కు వస్తుంటారు. వారి సైనిక స్థావరంలో ప్రత్యేకించి ఎం.టి.ఏ ను చానల్‌ను కూడ ఏర్పాటు చేసుకున్నారు. స్వయముగా వారు కూడ మరియు వారితో పని చేయునటువంటి వారి మిత్రులకు కూడ వారు ఎం.టి.ఏ కార్యక్రమాలను చూపిస్తూనే ఉంటారు. మరల వారిట్లు తెల్పిరి. గత కొన్ని జుమాలలో నేను తహ్రీక్ జదీద్ చందా ప్రాముఖ్యతను గూర్చి ప్రస్తావిస్తు వచ్చాను. కొన్ని రోజుల క్రితం, జుమా నమాజ్ తరువాత వారు మురబ్బి గారితో " నా కుమార్తేలు కూడ ఈ జుమా ప్రసంగమును వింటున్నారు. గడిచిన నెలలో ఒక అతిథి మాఇంటికి రావడం జరిగింది. అతడు వెళ్ళుచూ 25 షిలాంగ్ రూపాయలను 5 సంవత్సరాల వయస్సుగల నా చిన్న కుమార్తే అయినా సమీరా చేతికిచ్చి వెళ్ళేను. ఆ అతిథి వెళ్ళగానే ఆ అమ్మాయి 20 షిలాంగ్ రూపాయలను నా చేతిలో పెట్టి ఈ డబ్బును తహ్రీకే జదీద్ చందాలో చెల్లించమని మిగిలిన 5 షిలాంగ్‌లతో ఏమైన తినుబండరాలు కొనుగోలు చేయుదును " అని అన్నట్లుగా తెలిపిరి.

మరల లైబీరియా నుండి ముబల్లిఘ్ గారు ఇలా వ్రాసిరి: తహ్రీకే జదీద్ చందా వసూలు చేస్తు మాగీమా అనే జమాఅత్‌లోని ఒక ఇంటికి చేరుకున్నాము. తహ్రీకే జదీద్ చందా ఆవశ్యకతను గూర్చి వారికి వివరిస్తూ, అందులో చిన్నలు పెద్దలు, అందరు భాగాస్వాములు కావచ్చునని, తమ శక్తి సామర్థ్యములకు అనుగుణముగా అందులో చందా ఇవ్వవచ్చునని కూడ తెలుపడం జరిగింది. ఆ ఇంట్లో గల 6 లేదా 7 సంవత్సరాల బింటోసమావేర అనే ఒక అమ్మాయి, చిన్న చిన్న వస్తువులను బుట్టలో వేసుకొని అమ్మకొచ్చేది, మా సంభాషణలు వినగానే ఆ అమ్మాయి మా లాంటి చిన్న పిల్లలు కూడ అందులో పాల్గొనవచ్చునా? అని ప్రశ్నించగా, పాల్గొనవచ్చును అని సమాధానం ఇవ్వడం జరిగింది. అందుకు ఆ అమ్మాయి ఇంట్లోకి పరుగెత్తి కెళ్ళి 20లైబీరియన్ డాలర్‌లను తీసుకవచ్చి ఇస్తూ నా వద్ద ఇంతే మొత్తము గలదు. కావున నన్ను కూడ భాగాస్వామిని చేసుకొనుమని ఆ మొత్తంను చందాగా ఇచ్చినది. ఆ అమ్మాయి అమాయకత్వపు పనిని చూసి వారి తల్లిదండ్రులు కూడ చందా చెల్లించిరి.

ఇలాంటి త్యాగాలు చేయు ప్రత్యేకత కేవలం అహ్మదీయులకే గలదు. వారు చిన్నవారైనను, పెద్దవారైనను , ప్రపంచంలో ఏ ప్రాంతములో ఉన్నవారైనను ఉదాహరణలుగా నిలిచెదరు. పిల్లల త్యాగ స్ఫూర్తి వాస్తవానికి వారి మనస్థత్వపు ఉపేక్షకు పిలుపు వంటిది. కేవలం అల్లాహ్ ప్రీతి కొరకు తమ వాగ్దానాలను పూర్తి చేయుచూ త్యాగాలు చేయు ఉత్సాహం గల చిన్న వారిని, పెద్ద వారిని ప్రళయకాలం వరకు అల్లాహ్ తాలా జమాఅత్‌కు అనుగ్రహించు గాకా!. (ఆమీన్) .

సాంప్రదాయం ప్రకారం నవంబర్‌లో తహ్రీకే జదీద్ నూతన సంవత్సర ప్రకటణ వెలువడుతుంది. కావున నేడు నేను తహ్రీకే జదీద్ యొక్క 84వ సంవత్సరపు ఆరంభమును ప్రకటిస్తున్నాను. గత సంవత్సరపు కొన్ని విషయాలను కూడ నేను వివరించెదను. తహ్రీకే జదీద్ యొక్క 83వ సంవత్సరము ముగిసిపోయి 84వ సంవత్సరము నేను ముందుగా తెల్పినట్లుగా నవంబర్ ఒకటవ తేది నుండి ప్రారంభమగును. ఇప్పటి వరకు అందిన నివేదికల ప్రకారం తహ్రీకే జదీద్ ఆర్థిక త్యాగాలలో ఒక కోటి 25 లక్షల 80వేల పౌండ్లను త్యాగము చేయు అనుగ్రహము జమాఅత్ సభ్యులకు లభించెను. అల్ హందులిల్లాహ్. గత సంవత్సరముతో పోల్చి చూసినచో అల్లాహ్ తాలా అనుగ్రహము వలన 15 లక్షల 43 వేల పౌండ్లు అధికం. దేశాల వారిగా చూసినచో పాకిస్తాన్ ను ప్రక్కనబెట్టగా, మొదటి స్థానంలో జర్మని, రెండవ స్థానంలో ఇంగ్లాండ్, మూడవ స్థానంలో అమెరికా, నాలుగువ స్థానంలో కెనడా, ఐదవ స్థానంలో భారత్, ఆరవ స్థానంలో ఆస్ట్రేలియా, ఏడవ సా&థనంలో ఇండోనేషియా, ఎనిమిదవ స్థానంలో మిడిల్ ఈష్ట్, తొమ్మిదవ స్థానంలో మిడిల్ ఈష్ట్ పదవ స్థానంను ఘూనా పొందెను.

చెందా చెల్లింపుల ప్రకారం మొదటి, రెండవ స్థానాలను కూడ మిడిల్ ఈష్ట్ జమాఅత్‌లు పొందగా ఆ తరువాత క్రమంగా, స్విర్జర్లాండ్, ఇంగ్లాండ్, కాని యు.కే యొక్క సంఖ్య జల్సా సాలాన యు.కేలో పాల్గొనేవారి సంఖ్య కన్న తక్కువగా పేర్కొనడం జరిగింది. వాస్తవానికి జల్సాలో కూడ ఇంగ్లాండ్‌లో ఉన్న వారందరు పాల్గొనరు. దీని అర్థం ఏమిటనగా, ఈ అంశంలో ఇక్కడ ప్రత్యే శ్రద్ధ చూపడం లేదు. ఐదవ స్థానంలో అమెరికా, ఆరవ స్థానంలో ఆస్ట్రేలియా, ఏడవ స్థానంలో జర్మని. జర్మనిలో కూడ జల్సా సాలానలో పాల్గొనే వారి సంఖ్యకు సమీపంలోనే చందా దారుల సంఖ్య గలదు. దీని అర్థం అక్కడి జాతీయ, ప్రాంతీయ కార్యదర్శులు సభ్యులందరిని భాగస్వాములను చేయుటలో చాలా వరకు ప్రయత్నించారు. ఏనమిదవ స్థానంలో స్వీడన్, తొమ్మిదవ స్థానంలో నార్వే, పదవ స్థానంలో కెనడా నిలిచెను.

ఆఫ్రికా దేశాలలో జాతీయ స్థాయిలో చందా చెల్లింపుల నివేధికను చూసినచో ఘూనా, నైజీరియా, ఆ తరువాత మాలి, కెమ్రోన్, లైబీరియా, ఆ తరువాత బెనిన్ గలవు.

డబ్బులు అవే ప్రోగు అవును కాని ముందుగా చందాలో అధిక సభ్యులను భాగాస్వాములను చేయుమని నేను గత కొన్ని సంవత్సరాలుగా తెల్పుచున్నాను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు చివరికి అది ఒక్క పైసా అయినా కూడ, ప్రతి ఒక్కరి దగ్గరి నుండి తప్పక వసూలు చేయమని తెల్పిరి. ఏ విధముగానైతే ఒక్కొక్క చుక్కతో సముద్రం ఎలా ఏర్పడుతుందో అదే విధముగా ఒక్కొక్క పైసాతోనే చాలా పెద్ద మొత్తం ప్రోగు అవును.

(మల్ఫూజాత్ సంపుటి 6, పుట 40.అనుబంధము. ముద్రణ 1985, ఇంగ్లాండ్).






మొత్తానికి నేను చందా దారుల సంఖ్యను కూడ పెంచమని సూచించాను. అల్లాహ్ తాలా అనుగ్రహము వలన ఈ సంవత్సరము 16 లక్షలకు పైగానే చందా దారులు పాల్గొన్నారు. నూతనముగా పాల్గొనన్న వారి సంఖ్య రెండు లక్షలకు పైనే ఉన్నది. ఈ క్రమమంలో ఆఫ్రికా ఖండంలో ఒక్క నైజిరియాలోనే 57వేల మంది నూతన అహ్మదీయులు పాల్గొనగా, కేమూరున్‌లో 30 వేల మంది నూతన అహ్మదీయులు పాల్గొన్నారు. ఆ తరువాత బెనిన్, ఆయివరి కోస్ట్, నైజీర్, ఘని కినాకరి, గేంభియా, సెనిగాల్ , బుకీనా ఫాసు దేశాలు చెప్పుకోదగినవి. ఆఫ్రికా యేతర దేశాలలో ఇండోనేషియా, జర్మని, ఇంగ్లాండ్, భారత దేశం, అమెరికా, కెనడా వంటి దేశాలలో కూడ చందా దారుల సంఖ్య గణనీయముగా పేరిగింది. అయినా కూడ చందాలో పాల్గొనని జమాఅత్ సభ్యులు ఇంకా ఉన్నారు. వారిని కూడ భాగస్వాములను చేయడం వైపు ప్రత్యేక శ్రద్ధ చూపవలసిన అవసరం ఎంతైన గలదు.

పాకిస్తాన్‌లో అక్కడి నిర్వాహణ వ్యవస్థలో మార్పులు రావడం జరిగింది. అందుకోసము జిల్లాల వారిగా కాకుండా పట్టణాల ప్రకారం నివేధికను తయారు చేయడం జరిగింది. ఆ నివేధిక ప్రకారం, రబ్వా మొదటి స్థానంలో ఉండగా, ఇస్లామాబాద్, లాహెూర్ నగరం, అజీజా బాద్ కరాచి, దిల్లిగేట్ లాహెూర్, రావల్ పిండి, ముల్తాన్ , పేషావర్, కోయిటా, గుజరన్‌వాలా.

జిల్లాలా వారిగా త్యాగాలు అధికముగా చేయు జిల్లాల పేర్లు ఈ విధముగా గలవు. అవి సర్గోదా, ఫైసలాబాద్, ఉమర్‌కోట్ నెం 3, గుజ్రాత్ నెం 4, రావల్‌పిండి నెం 5, హైదారాబాద్ నెం 6, మీరుపూర్ నెం 7, బహేల్‌పూర్, ఓకాడా నెం 8, ఈ రెండు జిల్లాలు సమాన స్థానంను పొందినాయి. టోబాటేక్ సింగ్ నెం 9, కోటిలి స్వతంత్ర కాశ్మీర్ నెం 10.

జర్మనికి చెందిన మొదటి 10 జమాఅత్‌లు ఈ విధముగా గలవు: నోయిస్ నెం 1, ఆ తరువత రోయిడ్ మార్క్, ఆ తరువాత వాయిన్ గార్టన్, నేడా, పన్నే బర్గ్, మహది ఆబాద్, హైడిల్ బర్గ్, లంబర్గ్, కీల్ మరియు ఫ్లోర్జ్ హామ్, వారి పది పెద్ద జమాఅత్‌లు ఇలా గలవు. హెంబర్గ్, ఫ్రాంక్‌ఫ్రోట్, మోయిర్ ఫిలడన్, గ్రాస్ గ్రావ్, వేజ్‌బాదన్, డసన్ బాఖ్, మిన్ హాయిమ్, రెడ్ షెటర్డ్, డ్రామ్ ష్టర్డ్, మరియు ఓఫెన్ బాక్.

చెల్లింపుల విషయంలో ఇంగ్లాండ్‌లోని 10 పెద్ద జమాఅత్‌లు మొదటి స్థానంలో మస్జిద్ ఫజల్, వేస్టర్ పార్క్, బఋమింఘమ్ సౌత్, బ్రెడ్ పోర్ట్ నార్త్, పటిని, గ్లాస్‌గో, ఇస్లామాబాద్, న్యూమాలడన్, జలంకం, సకన్‌త్రోప్.

వ్యక్తిగత చెల్లింపుల దృష్ట్యా ప్రాంతాల వారిగా చూసినచో, సౌత్ ఈస్ట్ నెం 1 కాగా నార్త్ ఈస్ట్ నెం 2, ఇస్లామాబాద్ నెం 3, మాడ్‌లెండ్ నెం 4, స్కాట్ లాండ్ నెం 5.

అమెరికాకు చెందిన 10 జమాఅత్‌లు ఈ విధముగా గలవు. సెలికోన్ వ్యాలి నెం1, ప్రావిస్ కోన్ నెం 2, సైటెల్ నెం 3, డెట్రైట్ నె ం4, యార్క్ నెం 5, లాస్ ఎంజిల్ ఈస్ట్ నెం 6, సిలవర్ సుపర్ నగజ్ నె 7, షికాగో సౌత్ వెస్ట్, అట్లాంటా, లాస్ ఎంజిల్స్ ఇన్‌లాండ్స్.

వసూలు ప్రకారం కెనడాలోని ప్రాంతీయంగా చూసినచో వాన్ ఒకటో స్థానంను, ఆ తరువాత పీస్ విలేజ్, బ్రామ్‌టన్, విక్‌నోర్, మసి సాగా.

భారతదేశంలోని మొదటి పది జమాఅత్ (రాష్ట్రాల వారిగా) లు ఈ విధముగా గలవు. కేరళ, కర్నాటక, జమ్మూ కాశ్మీర్, తెలంగాణ, తమిళనాడు, ఒడిశా, పంజాబ్, బెంగాల్, డిల్లి, మహారాష్ట్ర. పది పెద్ద జమాఅత్‌ల దృష్ట్యా కాలికట్ కేరళ, పత్తాపిరియమ్ (కేరళ), ఖాదియాన్ (పంజాబ్). హైద్రాబాద్ (తెలంగాణ), కలకత్తా (బెంగాల్) కెన్నానూర్ టౌన్, పైంగాడి, మాథోటమ్, కరులాయి.

ఆస్ట్రేలియాలోని మొదటి పది స్థానాలను సాధించిన జమాఅత్‌లు ఈ విధముగా గలవు. కాసిల్ హిల్, మెల్‌బరన్, బేర్‌విక్, ఏక్ట్ కెనిజా, మార్డడన్ పార్క్, బ్రెజ్‌బీన్, లూగన్, ఎడ్‌లిడ్ సౌత్, పిలంప్‌టన్, మెల్‌బర్న్ లాంగ్ వారిన్, పిజిత్, మెల్‌బర్న్ ఈస్ట్.

అల్లాహ్ తాలా వీరందరి ధన, ప్రాణాలలో అనంత శుభములను కలుగజేయును గాకా! (ఆమీన్).

దీని తరువాత నేను మరొక ఉద్యమము మరియు ప్రకటన గూర్చి మీకు తెలుపదలచితిని. ఈ ప్రకటన స్థోమత గల యు.కే వాసులకోసం ప్రత్యేకముగా, ప్రపంచ అహ్మదీయుల కోసం పుణ్యఫల దాయినిగా ఉండును. ఆ ప్రకటన ఏమిటనగా మస్జిద్ బైతుల్ ఫుతుహ్ యొక్క కాలిపోయిన భాగంను పునర్ నిర్మించాలనే విషయంను గూర్చి ఈ ప్రకటన చేయుచున్నాను. మస్జిద్ యొక్క ఒక భాగం కాలిపోయి సుమారు రెండు సంవత్సరాలు అవుతుంది. 1984 నుండి ఖిలాఫత్ ఇక్కడ ఉండడం వలన ప్రపంచం నుండి అనేకులు ఇక్కడికి వస్తున్నారు. వారి బస మరియు ఇతరాత్ర కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది. గత కొన్ని సంవత్సరాలుగా ప్రపంచ వివిధ దేశాల ఉపశాఖల వారు మరియు కొన్ని బృంధాలు సంవత్సరమంతయు ఇక్కడి వస్తూ పోతూ ఉంటారు. వారి బసకు తగిన ఏర్పాట్లు చేయవలసి ఉంటుంది. మస్జిద్‌ను అంటిపెట్టుకొని కొన్ని గదులు, ప్రాంగణము ఉండేది. గతంలో అక్కడే ఏర్పాట్లు చేసేవారు. ఆ భాగం అగ్నికి ఆహుతి అయిన తరువాత చాలా ఇరుకుగా ఏర్పడింది. అందుకని ఆ భాగాన్ని మరల నిర్మించు కార్యక్రమాన్ని రూపొందించారు. చాలా పెద్ద ప్రణలికా ఇది. ప్రదేశం కొంచమే ఉన్నా కూడ ప్రణాళిక చాలా పెద్ద ఎత్తులో రూపొందించడం జరుగుతుంది. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబే రహ్మాఉల్లాహ్ తాలా ఈ మస్జిద్ నిర్మాణంను చేపట్టినప్పుడు ప్రారంభములో 50 లక్షల పౌండ్స్ సేకరణ కోసం ప్రకటన చేసిరి. కాని మస్జిద్ యొక్క ముఖ్య భాగాన్ని వదిలి ఇతర భాగాల కోసం ఖర్చు చేయడం వలన మరల మరో 50 లక్షల పౌండ్స్ సేకరణ కోసం ప్రకటన చేసిరి. ఆ తరువాత కూడ చాలా పనులు నెమ్మది నెమ్మదిగా పూర్తి చేయడం జరిగింది. ఈ ఖర్చును జమాఅత్ తన వార్షిక బడ్జెట్ నుండి ఖర్చు చేసింది. ఈ విధముగా చాలా వరకు ఏర్పాట్లన్నియు పూర్తి చేయడం జరిగింది. ఏది ఏమైనప్పటికి జరిగింది ఒక దుర్ఘటన. అల్లాహ్‌తాలా విధి ప్రకారం జరిగిందని భావించాము. మంటలు అంటుకున్నాయి, చాలా భాగం కాలిపోయినది. నూతనంగా ఏర్పాటు చేసిన ప్రణాళిక ప్రకారం కూడ ఇప్పుడు ఆ మస్జిద్ పునర్ నిర్మాణం కోసం ఒక కోటి 10 లక్షల పౌండ్స్ అవసరము గలదు. ఇన్సూరెన్స్ ద్వారా లభించినది మరియు ఇతరులు చెల్లించినది చూసినచో అందులో సగ భాగం ప్రోగు అయినది. బహుశా సగ భాగానికి కన్న ఎక్కువ ధనం ప్రోగు చేయవలసి ఉన్నది. గతంలో చేసినట్లు ప్రస్థుతం కూడ జమాఅత్ సభ్యులే ఇందుకై ధనమును ప్రోగు చేయవలసి ఉన్నది.

బైతుల్ ఫుతుహ్ మస్జిద్ సంపూర్ణముగా అందముగా ఉన్నప్పుడు యూరవ్ ఖండంలో గల 50 అందమైన నిర్మాణాలలో ఒకటిగా పరిగణించేవారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబే రహ్మాహుల్లాహ్ తాలా ఈ ప్రకటన చేసినప్పుడు ఆ మస్జిద్ యూరవ్ ఖండంలోనే పెద్ద మస్జిద్‌గా గుర్తింపు పొందునని భావిస్తున్నట్లుగా ఆకాంక్షను వ్యక్తపర్చిరి. ఈ మస్జిద్‌ను మించి మరే మస్జిద్ కూడ పెద్దగా నిర్మించలేరని కూడ ఆశా భావాన్ని తెల్పిరి. 7 వేల నుండి 8 వేల వరకు ఈ మస్జిద్‌లో వచ్చినచో చాలా సంతోషముగా ఉండునని కూడ వారు తెల్పిరి. కాని మస్జిద్ యొక్క ప్రాంగణములను పరిగణములోకి తీసుకున్నచో 10 వేల మంది ఈ మస్జిద్‌లో ఒకేసారి పాల్గొనవచ్చును.

(సేకరణ అల్ ఫజల్ ఇంటర్నేషల్ 7-13 ఎప్రిల్ 1995, పుట 5,6 . మరల 23-30 మార్చి 2001, పుట 6)

కాని ఆ సామర్థ్యం కూడ రెండు మూడు సంవత్సరాల తరువాత

తగ్గిపోయింది. ఇతర జమాఅత్ సభ్యులు ఇచటికి పండగ నమాజ్‌లు సల్పుటకు రాకండి, మీ మీ ప్రాంతలోనే నమాజ్‌లు సల్పండి అని ప్రకటణలు చేయవలసి వచ్చేవి. అయినా కూడ ప్రజలు రావడం వలన ఉద్యానవనంలో ఏర్పాట్లు చేసి పండుగ నమాజ్‌లు సల్పేవారము. మొత్తానికి అవసరం ఉన్నది. మనకు సాధ్యమైనంత వరకు ఎంత పెద్దగా, విశాలముగా నిర్మించగలమో అంత పెద్దగా విశాలముగా నిర్మించడానికి చాలా వరకు ప్రయత్నించాలి. గతంలో ఈ మస్జిద్ నిర్మాణంలో భాగస్వాములయ్యే భాగ్యం పొందని వారందరు ఈ సారి చేపట్టు నిర్మాణంలో తప్పక భాగస్వాములు కావలెను. ఎందుకనగా ఇది యు.కే జమాఅత్ యొక్క ప్రణాళిక. అందుకోసము మనము చూసినచో ఇది యు.కే జమాఅత్ సభ్యుల బాధ్యత. జమాఅత్ నిర్మాణం కావున ఇక్కడి జమాఅత్ సభ్యులందరు అధికముగా భాగస్వాములు కావలెను. అదే విధముగా ఇతర దేశాలలో ఆర్థిక స్థోమత గల వారందరు కూడ ఇందులో పాలుపంచుకోవాలి. జమాఅత్ పరంగా మరియు ఉపశాఖల పరంగా వారు తమ సామర్థ్యాన్ని బట్టి ఇందులో భాగస్వాములు కావలెను. ఎందుకనగా సంవత్సరమంతయు ఇక్కడికి అతిథులు వస్తూనే ఉంటారు. యు.కే జమాఅత్ ప్రతి నెల వారికి అతిథి మర్యాధలు చేస్తూనే ఉంటుంది. ఈ సంఖ్య నేడు వేలలోకి చేరుకుంది.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక సందర్భములో ఇలా తెల్పిరి: “ ఆలంగీర్ చక్రవర్తి కాలంలో రాజమందిరపు మస్జిద్‌కు మంటలు అంటుకున్నాయి. ప్రజలు పరుగులు తీస్తూ చక్రవర్తి వద్దకు వచ్చి మస్జిద్‌కు మంటలు అంటుకున్నాయి అని తెల్పిరి. ఈ వార్త వినగానే చక్రవర్తి వెంటనే సజ్దాలోకి వెళ్ళి దేవునికి కృతజ్ఞతలు తెలుపెను. వారి పరిచారకులు ఆశ్చర్యముతో చక్రవర్తి గారు ఇది కృతజ్ఞతలు తెలుపుకోవలసిన సమయం కాదు కదా? ఒకవైపు రాజమందిరపు మస్జిద్ అగ్నికి ఆహుతి అవుచున్నది. మరొక ప్రక్క ముసల్మానుల హృదయాలు ఆవేధనతో తల్లడిల్లిపోతున్నాయి. అందుకు చక్రవర్తి ఇలా సమాధానం ఇచ్చెను. ఎంతో పెద్దదిగా, వైభవోపేతంగా నిర్మించబడిన మస్జిద్ ఇది, దీనిని ద్వారా కొన్ని వేల మంది ప్రజలు ప్రయోజనం పొందుతున్నారు. బహుశా ఏదైన ప్రణాళిక కారణంగా నేను కూడ ఈ పుణ్యకార్యములో భాగస్వాముడినైనచో ఎంత భాగుండును అని చాలా కాలం నుండి ఎదురుచూస్తున్నాను. కాని నలు దిక్కుల నుండి ఇది సంపూర్ణముగా, ఎలాంటి లోటుపాట్లు లేనిదిగా ఉన్నట్లు కనిపించు చుండెను. ఏ విధముగా నేను ఈ పుణ్యకార్యములో భాస్వాముడను అవుతాను అనే విషయం నాకు ఏమాత్రం అర్థం కాకుండా పోయింది. కాని నేడు అల్లాహ్ తాలా ఈ పుణ్యకార్యములో భాగస్వాముడను అవడం కొరకు నా కొరకు ఒక మార్గమును తెరచినాడు. **“వల్లహు సమీఉన్ అలీమ్”**
(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 387, ముద్రణ 1985, ప్రచరణ లండన్).

కావున నేను ముందుగా తెల్పినట్లుగా గతంలో భాగస్వాములుల కానివారు ఈ ప్రణాళికలో తప్పకుండా భాగస్వాములు కాగలరు. మీరు చేసిన వాగ్ధానాలను మూడు సంవత్సరాలలో పూర్తి చేయుటకు ప్రయత్నించండి, మీ వాగ్ధానంలో మూడవ వంతు మాత్రం మొదటి సంవత్సరములోనే చెల్లించండి.

ఈ ప్రణాళిక వివరణలు ఇలా గలవు. గతంలో నిర్మించిన ఈ ప్రాంతం నాలుగు వేల ఏడు వందల స్కేయర్ మీటర్లు. కాని ప్రస్థుతం చేపట్టుచున్న ప్రణాళిక ప్రకారం దీని వైశాల్యం ఐదు వేల ఎనిమిది వందల స్కేయర్ మీటర్లు. వీటితో పాటు నాసిర్ హాల్ కప్పు ఎత్తును కూడ పెంచడం జరుగుతుంది. రెండవ అంతస్థులో కార్యాలయాలను ఏర్పాటు చేయబడను, మూడవ మరియు నాలుగవ అంతస్థులో ప్రదర్శన శాలలు, ప్రాంగణములు, అతిథులకై వసతి గృహాలు వంటివి నిర్మించాలని నిర్ణయించబడింది. ముఖ ద్వారం నుండి కొంత దూరంలో దీని నిర్మాణం చెపట్టబడును, ఫలితముగా పార్కింగ్‌కు కూడ సౌకర్యం లభించును. తద్వారా వాహనాల రాకపోకలకు సులభముగా జరుగును. కాలి నడక నడిచేవారకి కూడ సౌలభ్యంగా ఉండును. మహిళలకు, పురుషులకు వేరు వేరు దారులు ఉండును. ఇది ప్రణాళిక. అల్లాహ్ తాలా మనకు సహకరించును గాకా! మరియు యు.కే జమాఅత్‌కు ఈ ప్రణాళికను పూర్తి చేయి భాగ్యమును అల్లాహ్ తాలా కల్పించుగాకా! (ఆమీన్).

నమాజ్ తరువాత నేనొక పరోక్ష జనాజ నమాజ్‌ను చదువించెదను. ఈ జనాజ గౌ॥ ఆదిల్ హమూద్ నాఖుజా గారిది. వీరు 14అక్టోబర్ 2017న హృదయ స్పందన నిలచిపోవడం వలన 40 సంవత్సరాల వయస్సులో పరమపదించిరి. **ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.** వారి కుమారుడు తారీఖ్ గారు ఇలా తెలిపిరి: బైఅత్ చేయుటకు ముందు నా తండ్రి గారు నమాజ్‌లను క్రమతప్పకుండా సల్పేవారు కాదు. కాని బైఅత్ చేసిన తరువాత వారు నమాజ్‌లను క్రమబద్ధముగా సలుపడమే గాకుండా ధార్మిక ఆవశ్యకత మరియు జమాఅత్‌తో అనుబంధమును ఏర్పర్చుకోవడంను గూర్చి మనకు ఎల్లప్పుడు హితోపదేశం చేసేవారు. వారు మమ్ములను ప్రోగు చేసి సామూహిక నమాజ్‌ను క్రమం తప్పకుండా సల్పేవారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి పుస్తకాలను చదువేవారు. ఎం.టి.ఏ యొక్క ఫ్రీక్వెన్సికి చెందిన కార్డును ఎల్లప్పుడు తన వెంట ఉంచుకునే వారు. ఎక్కడికి వెళ్ళిన వారు కార్డులను పంచిపెట్టేవారు, మరియు జమాఅత్ ప్రచారం చేసేవారు. అమ్మదియ్యత్‌లో చేరిన తరువాత వారి జీవన శైలి అంతయు పూర్తిగా మారిపోయింది. వారి ముఖంలో ఎల్లప్పుడు సంతోషం, ఆనందం కనిపిస్తు ఉండేవి.

ఒక అహ్మది మిత్రుడు అలి అల్ ఘుర్బాని గారు ఇలా తెల్పిరి: బైఅత్ కన్న ముందు క్రీ॥ శే॥ వారు, నన్ను మరియు ఇతర కొందరు మిత్రులను తన ఇంటికి ఆహ్వానించి అహ్మదియ్యత్‌ను గూర్చి అడిగి తెలుసుకునేవారు. ఆ విధముగా మేము అనేక సమస్యాత్మక సందేశాలను అనగా దజ్జాల్ ఆగమనం, మసీహ్ అలైహిస్సలాం జీవితం, మరణం ను గూర్చి, మహ్ది అలైహిస్సలాం అవతరణకు చెందిన విషయాలను నివృత్తి చేశాము. వారికి మా విధానం, జమాఅత్ సిద్ధాంతాలు ఎంతో నచ్చాయి. జమాఅత్‌కు వ్యతిరేకముగా ఏ విషయమును విన్న వెంటనే దాని వాస్తవమును తెలుసుకొనుటకు ప్రయత్నించేవారు. వారు బైఅత్ చేయుటకు ముందుగానే మా పై ఒక నింద మోపి మమ్ము జైలుకు పంపించడం జరిగింది. వీరు అప్పటికి అహ్మదియ్యత్ స్వీకరించకున్నను మాతో పాటు ఎంతో సహనంతో, ఓర్పుతో మాకు సహకరిస్తూ ఆ పరిస్థితులను ఎదుర్కొనెను.

బైఅత్ చేసిన తరువాత వారి జీవన విధానం పూర్తిగా మర్పుతో కూడినదనే విషయంను వారి ఇతర బంధువులు కూడ ప్రస్తావించారు. ధార్మిక విషయంలో ఎప్పుడు ఎవరితో సంభాషించిన పవిత్ర ఖుర్ఆన్ సూక్తులను మరియు హదీసులను ఆధారముగా చూపేవారు. వీరు ఇంత త్వరగా ఇంతటి ధార్మిక విజ్ఞానాన్ని ఎక్కడి నుండి పొందారు అనే విషయంపై మేము ఆశ్చర్యమునకు గురి అయ్యేవారము. వారిని అడిగి తెలుసుకోగా ఈ విజ్ఞానాన్ని అంతయు నేను హజ్రత్ మసీహ్ మౌవూద్ పుస్తకాల ద్వారా నేర్చుకున్నాను అని సమాధానం ఇచ్చేవారు. ఎందుకనగా వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి నుండి తేజస్సును పొందారని కూడ తెలిపేవారు.

వీరు తమ జ్ఞాపకముగా తన భార్యతో పాటు ఒక కుమారుడు, ఒక కుమార్తెను వదిలి వెళ్లిరి. వారి కుటుంబ సభ్యులలో అధికులు అల్లాహ్ తాలా అనుగ్రహం వలన అహ్మదియ్యత్‌ను స్వీకరించినారు. అల్లాహ్ తాలా వీరి స్థానాన్ని పెంచును గాకా!, కరుణా, దయా గుణాలను ప్రదర్శించుగాకా!, వీరికి తమ ప్రియమైన వారి సాన్నిహిత్యంతో స్థానము కల్పించుగాకా!, వీరి భార్య పిల్లలను సంరక్షించుగాకా!, వారి అవసరాలను తీర్చుగాకా!, వారందరిని పవిత్రులుగా, స్వచ్ఛత గలవారిగా తీర్చిదిద్దు గాకా!, వారి సంతానానికి వారి అడుగుజాడలలో నడిచే భాగ్యమును కల్గించు గాకా! (ఆమీన్).

( 12 వ పేజి తరువాత చదువుము)

మహా గొప్ప సందేశహరుడు సయ్యద్నా హజ్రత్ ఖాతముల్ అన్బియాను --- నకు ప్రతీకగా చేసి పంపెను. దురూద్ షరీఫ్ అను కానుక వారు సమాజానికి ఇచ్చిరి. ఈ దురూద్‌లో ప్రస్తావించిన దుఆ శుభముతో అల్లాహ్ తఆలా ఈ కాలములో వారి నిజమైన ప్రేమికుడు సయ్యద్నా హజ్రత్ మసీహ్ అలైహిస్సలాం, ప్రళయ దినము వరకు కొనసాగు వారి ఖలీఫాల పరంపరను కొనసాగించెను. వారి ద్వారా ప్రపంచములో ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రచారము, ప్రచురణ కార్యము కఠిన వ్యతిరేకత ఎదురైనను ప్రపంచ నలుమూలలలో వ్యాపించుచున్నది. అల్లాహ్ తఆలా తన అవతారులకు, మిత్రులకు వ్యతిరేకులకు విరుద్ధముగా ఎల్లప్పుడు దుఆల ద్వారనే ఆమోదము తెలుపుచు విజయమందించుతాడు. వ్యతిరేకులు ఎల్లప్పుడు విఫలం, అసఫలమగుదురు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దుఆ ఆమోదము గురించి ఇట్లనిరి.

“దైవ దాసుల స్వీకరణను గుర్తించుటకు దుఆ ఆమోదము ఒక గొప్ప సంకేతమని గుర్తుండవలెను. దుఆ ఆమోదమును మించి మరొక సంకేతము లేదు. దేవుని ఆస్థానములో ఒక దాసునికి గౌరవము, మర్యాద గలదను సాక్ష్యము దుఆ ఆమోదముతోనే నిరూపితమగును. దుఆల ఆమోదము ప్రతి చోట అనివార్యము కాదు. ఎప్పుడో ఒకసారి వైభవోపేతుడైన దేవుడు తన ఇష్టమును కూడ కొనసాగించును. కాని ఆమోదిత గౌరవనీయుల ఒక సంకేతమేమనగా ఇతరుల కంటే అధికముగా వారి దుఆలు ఆమోదించబడునను విషయములో సందేహము లేదు. దుఆల ఆమోద విషయములో ఎవరు వారిని ఎదురించలేరు.”

**(హఖీఖతుల్ వహీ - రూహానీ ఖజాయిన్ సంపుటి 22 పుట 334)**

గౌ॥ పాఠకులారా! దుఆ ఆమోదము గురించి కొన్ని విశ్వాస భరిత సంఘటనలను నేనిప్పుడు ప్రస్తావింతును. వీటి ద్వారా సజీవ, సర్వమునకు కారకుడైన అల్లాహ్ తఆలా ఉనికి తెలియును.

గౌ॥ పాఠకులారా! అల్లాహ్ తఆలా తన అవతారుల, ప్రవక్తల దుఆలను తరచుగా ఆమోదించునను విషయము విధితమే. అందరి కంటే ఎక్కువ మన యజమాని సయ్యద్నా రసూలె పాక్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు ఈ సత్కారము గలదు. కనుక పలు ప్రత్యేక సంఘటనలను ప్రస్తావింతును.

“బదర్ యుద్ధములో ముస్లిముల సంఖ్య 313. వారు నిరాయుధులు. కాని అవిశ్వాసుల సైన్య సంఖ్య వెయ్యి యుండెను. వారు పూర్తిగా ఆయుధములతో సన్నద్ధమైయుండిరి. ఈ అంతరమును చూచి బాహ్య రూపంలో కూడ ముస్లిములు విజయులగుదురని నమ్మలేము. మన యజమాని రసూలె పాక్ సల్లం ఒక గుడారములో ప్రవేశించి తన సర్వాధికారి అయిన దేవుని ఎదుట ఇట్లు వేడుకొనిరి. ఓ దేవుడా! నేడు ఈ గణించదగ్గ సమూహము అంతమైనచో అనంతరం నీ పేరును ఉచ్చరించే వారెవరు భూమి పై యుండరు. అల్లాహ్ తఆలా ప్రకోపము ఉద్రేకించెను. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దుఆలు ఆమోదించబడి ముస్లిములకు విజయము లభించెను.

ఇదే విధాముగా మక్కాలో ముస్లిములు తీవ్రముగా వ్యతిరేకించబడిరి. ఇద్దరు ఉమర్లు ముస్లిములను తీవ్రంగా వ్యతిరేకించుచుండిరి. వారు అల్లాహ్ తఆలాను ఇట్లు వేడుకొనిరి. ఓ అల్లాహ్ ఇద్దరి ఉమర్లలో ఒకరిని నాకు ప్రసాదించుము. అల్లాహ్ తఆలా వారి దుఆలను ఆమోదించుచు హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి)ను వారికి ప్రసాదించెను. హజ్రత్ ఉమర్ ఇస్లాంలో ప్రవేశించగానే మక్కా వ్యతిరేకులలో ఒక ఆందోళన మొదలైనది. అదే రోజు ముస్లిముల వ్యతిరేకతలో తగ్గుదల ఏర్పడినది. తద్వారా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం, వారి అనుచరులు గొళ్లెం పెట్టిన గదులలో ప్రచారము చేసే బదులు బహిరంగంగా ప్రచారం చేయడం మొదలు పెట్టిరి.

ఆంహజ్రత్ సల్లం అరబ్ రాజులకు ప్రచార ఉత్తరములు వ్రాసిరి. ఈ సందర్భముగా సమయ భావము వలన దుఆతో సంబంధమ్ను వాటిలోని ఒక్క ఉత్తరమును ప్రస్తావించుట విశ్వాసమును బలపరచును. హుజూర్ ద్వారా హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ హుజాఫా (రజి) ఈ ఉత్తరమును తీసుకొని కిస్రా రాజు ఆస్థానములోకి చేరిరి. కిస్రా ఆ ఉత్తరమును అనువాదకునికిచ్చి చదవి వినిపించమని ఆజ్ఞాపించెను. అనువాదకుడు ఆ ఉత్తరమును వినిపించగా కిస్రా కోపముతో ఆ ఉత్తరమును చింపి వేసి ఇట్లు ఆదేశించెను. ఈ ప్రవక్తృత్వ ప్రకటితుని వద్దకు ఒక ఉత్తరము వ్రాసి ఒక సైన్యాధికారి, ఒక సవార్‌ను పంపుము. ఉత్తరము అందగానే రాజు ఆస్థానములో హాజరు కావాలని ఆదేశము అందించుము.

కనుక కిస్రా ఆదేశమును తిరస్కరించినచో అతడు మిమ్ములను, మీ జాతిని సర్వనాశనము చేయును, మాతో రాగలరని ఆ దూతలు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు తెలిపిరి. రేపు మీరు మరల నాతో భేటి కాగలరని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారితో అనిరి. వారు అల్లాహ్ తఆలాతో దుఆ చేసిరి. వైభవోపేతుడైన కిస్రా అహంకారమునకు శిక్షగా మేము అతనిపై అతని కుమారున్ని నియమించినామని అల్లాహ్ తఆలా వారికి సమాచారమందించెను. ఇటులనే జరిగెను. ఈ సంఘటన రసూలె పాక్ సల్లల్లాహు అలైహి వసల్లం సత్యమును తెలుపనట్లే అల్లాహ్ తఆలా తన దాసుల దుఆలను వినునని స్పష్టము చేయును.

గౌ॥ పాఠకులారా! సమయమును దృష్టిలో వుంచుకొని నేనిప్పుడు సయ్యద్నా నసూలె పాక్ సల్లం నిజమైన దాసుడు సయ్యద్నా హజ్రత్ ఇమామ్ మహ్దీ, మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దుఆల ఆమోద రెండు సంఘటనలను ప్రస్తావింతును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక సారి నవాబ్ ముహమ్మద్ అలీ ఖాన్ రజి కుమారుడు అబ్దుర్రహీమ్ గారు తీవ్ర అనారోగ్యమునకు గురైనప్పుడు దుఆ చేయగా “దైవ నిర్ణయము మార్చరానిది, మృత్యువు తప్పదు” అని దైవవాణి అందినది. నవాబ్ గారు సర్వమును వీడి ఖాదియాన్ వచ్చుచున్నారు. వారి కుమారుడు మరణించినచో వారు విశ్వాసము కోల్పోయే అవకాశమున్నదనే ఆలోచన వారికి వచ్చెను. అందుకే వారు అల్లాహ్ తఆలా ఆస్థానములో ఇట్లు వేడుకొనిరి. ఓ నా దవుడా! నేను ఈ బాలుని అరోగ్యము కొరకు సిఫారసు చేయుచున్నాను. బదులుగా చాలా గట్టిగా --- అనగా నా అనుమతి లేనిదే ఎలా సిఫారసు చేయుచున్నావని దైవవాణి అందెను. ఇప్పుడు చూడండి! హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఎంత గొప్ప వ్యక్తులు. 13 వందల సం॥ల నుండి ప్రపంచము వారి కొరకు నిరీక్షించెను. వారు సిఫారసు చేయగా అనుమతి లేనిదే సిఫారసు చేయుటకు మీరెవరని అల్లాహ్ తఆలా హెచ్చరించెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనేవారు. ఈ దైవవాణి అందగా నేను పడిపోయినాను, శరీరము వణకడం మొదలయ్యెను. నా ప్రాణము పోవుచుండెను. కాని ఈ స్థితి ఏర్పడినప్పుడు --- అన్నప్పుడు మేము సిఫారసునకు అనుమతి ఇచ్చుచున్నామని అల్లాహ్ తఆలా అనెను. తద్వారా వారు సిఫారసు చేయగా అబ్దుర్రహీమ్ ఖాన్ ఆరోగ్యవంతులైరి.

ఇదే విధముగా హుజూర్ ఇట్లనిరి. హైద్రాబాద్ నివాసి అయిన అబ్దుల్ కరీమ్ నామము గల బాలుడు మా పాఠశాలలో విద్యార్థి. దైవ నిర్ణయము వలన అతన్ని పిచ్చి కుక్క కరిచెను. చికిత్స కొరకు మేము అతన్ని కసోలి పంపితిమి. కొన్ని రోజుల వరకు అతడు కసోలిలో చికిత్స పొందెను. తరువాత ఖాదియాన్ తిరిగి వచ్చెను. కొన్ని రోజుల తరువాత పిచ్చి కుక్క కరిసినందుకు వెలువడే పిచ్చితనపు లక్షణములు బహిర్గతం కావడం మొదలైనవి. నీరుతో భయపడడం మొదలు పెట్టెను. స్థితి భయంకరంగా మారినది. అప్పుడు స్వదేశము నుండి దూరమున్న అతని కొరకు నాలో తీవ్ర వ్యాకులత మొదలయ్యెను. దుఆ కొరకు ఒక ప్రత్యేక దృష్టి కలిగెను. ఆ వ్యక్తి కొన్ని గంటలలోనే మరణించునని ప్రతి ఒక్కరు భావించుచుండెను. విధి లేక అతన్ని బోర్డింగ్ నుండి తీసి బయట విడిగా ఒక గృహములో ఇతరుల కంటే దూరముగా జాగ్రత్తగా వుంచబడెను. కసోలి ఆంగ్ల వైద్యులకు ఒక టెలిగ్రామ్ పంపబడెను. ఈ స్థితిలో ఇతని కొరకు ఏదైనా చికిత్స యున్నదా అని విచారించబడెను. అక్కడి నుండి టెలిగ్రామ్ ద్వారా ఇట్లు సమాధానము వచ్చెను. “నథింగ్ కేన్ బి డన్ అబౌట్ అబ్దుల్ కరీం” అనగా ఈ స్థితిలో అతనికి ఎలాంటి చికిత్స

చేయలేము. కాని ఆ నిరుపేద, దూర ప్రాంత వాసి కొరకు నా హృదయములో చాలా శ్రద్ధ కలిగినది. ఇతడు చనిపోయినచో చాలా పెద్ద ఎత్తున శత్రువులు అవహేళన చేయుదురని నా మిత్రులు కూడ అతని కొరకు దుఆలు చేయాలని చాలా పట్టు పట్టిరి. అప్పుడు నా హృదయము అతని కొరకు తీవ్ర బాధ, వ్యాకులతకు గురయ్యెను. అసాధారణ శ్రద్ధ ఏర్పడినది. అది తన ప్రయత్నముతో కలుగలేదు. కేవలం అల్లాహ్ తఆలా తరపున ఏర్పడినది. ఇది ఏర్పడినచో అల్లాహ్ తఆలా అనుమతితో అది ప్రభావము చూపును. దానితో మృత్యువు కూడ జీవించే అవకాశముండును. సారాంశమేమనగా అతని కొరకు అల్లాహ్ ఆమోద స్థితి ఏర్పడినది. ఆ శ్రద్ధ ఉన్నత స్థితికి చేరినప్పుడు ఆ మృతునిలో జీవించే లక్షణములు మొదలైనవి. ఒకప్పుడు అతడు నీరుతో భయపడుచుండెను. వెలుతురుతో దూరము పారిపోవుచుండెను. ఒక్క సారిగా ఆరోగ్యము మెరుగు పడడం మొదలయ్యెను. నిర్భయముగా నీరు త్రాగి, నీటితో వజూ చేసుకొని నమాజ్ కూడ చదివెను. రాత్రంతా నిద్ర పోయెను. భయపడే, పశువు స్థితి దూరమయ్యెను. చివరకు కొన్ని రోజులలో అతడు ఆరోగ్యవంతుడయ్యెను. అతనిలో బహిర్గతమైన పిచ్చితనము అతన్ని చంపుటకు కాక అల్లాహ్ తఆలా సంకేతము బహిర్గతమగుటకేనని నా హృదయములో వెంటనే ఆలోచన వేయబడెను. ఒకరిని పిచ్చి కుక్క కరిచిన తరువాత పిచ్చితనపు లక్షణములు బహిర్గతమైనచో బ్రతికిన సంఘటన లేదని అనుభవజ్ఞులు అభిప్రాయపడుచున్నారు.

నేను నా మిత్రులకు తెలువునదేమనగా బాగుగా గుర్తుంచుకొనుము. హృదయపూర్వకముగా వినుము. హృదయములో భద్రపరచుకొనుము. అల్లాహ్ తఆలా తన అంతిమ పుస్తకము పవిత్ర ఖుర్‌ఆన్‌లో తన ఉనికి, దైవ ఏకత్వమును గట్టి నిదర్శనములతో, నిరూపించెను. ఒక గొప్ప ఉనికి, కాంతి గలదు. ఆ శక్తివంతమైన ఉనికి శక్తులు, విచిత్రములను చూచి కూడ అతని ఉనికిలో సందేహములు, అనుమానాలను వ్యక్తపరచు దురదృష్టవంతులని నిజముగా గుర్తుంచుకొనుము. అల్లాహ్ తఆలా తన శక్తివంతమైన ఉనికి, విధేయతార్థత గల ఉనికి సాక్ష్యము గురించియే ఇట్లనెను. --- (ఇబ్రాహీమ్) భూమ్యాకాశములను పుట్టించితిని అల్లాహ్ తఆలా ఉనికిలో కూడ అనుమాను కలుగవచ్చునా ? **( హఖీఖతుల్ వహీ పుట 46,47)**

**ఇప్పుడు నేను అహ్మదియ్యా జమాఅత్ ఖలీఫాల దుఆల ఆమోద విశ్వాసభరిత సంఘటనలను ప్రస్తావింతును.**

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజియల్లాహు అన్‌హు తమ ఒక దర్స్‌లో ఇఖ్లాస్ అధ్యాయ విశ్లేషణలో ఇట్లు తెలిపిరి. "హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మహిమలలో ఒకటి వారి దుఆల ఆమోదము. ఇందులో పోటీకి ప్రపంచ వ్యాప్త క్రైస్తవులు, ఆర్యులు, మొ॥ వారికి పదే పదే సవాలు విసరడమైనది. కాని వారికి పోటీగా నిలిచే అర్హత ఎవరికి లేదు. **(జమీమా అఖ్బారె బదర్ : పుట 39)**

గౌ॥ ఖాజీ గారు హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ దుఆ ఆమోద సంఘటనల పరంపరలో ఒక సంఘటన ఇట్లు వ్రాసిరి. "లఖ్నౌ నివాసి షేఖ్ ముహమ్మద్ ఉమర్ గారు లాహోర్ మెడికల్ (కళాశాల)లో చదివేవారు. (తదనంతరం అహ్మదియ్యా జమాఅత్‌లో వీరు డా॥ ముహమ్మద్ ఉమర్‌గా, వినమ్రులుగా, బాబూ అబ్దుల్ హమీద్ రైల్వే ఆడిటర్ గారి అల్లునిగా పేరు పొందిరి. ఆరంభము నుండే స్వతంత్ర స్వభావము కలిగి యుండిరి. ఎవరి ఎదుట మోకరిల్లే వారు కాదు. నమాజ్, ఉపవాసములలో క్రమం తప్పేవారు కాదు. తహజ్జుద్ కూడ చదివేవారు. అతిథి మర్యాదలు చేసేవారు, పేద రోగుల పాలిట సహానుభూతి చూపేవారు. దుఆ కొరకు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ సేవలో హాజరయ్యేవారు. మెడికల్, ఉపాధ్యాయులు, పెద్దలతో వారికి పడేదికాదు. ఏదో ఒక సాకుతో నన్ను ఫేయిల్ చేస్తారని వారు భావించేవారు. రెండు సం॥లు వరుసగా ఫెయిల్ చెయ్యగా ఉద్దేశపూర్వకముగానే హజ్రత్ ఖలీఫా అవ్వల్ భావాలను ఉద్రేకింపజేయుచు వారి సమావేశములో నన్ను ఉద్దేశించి స్పష్టమైన గట్టి పదములలో అవిశ్వాస తరహాలో ఇట్లనిరి. 'దేవుడు లేనే లేడు, వున్నా అతని శక్తి మెడికల్ పర్యవేక్షకుల ముందు నడవడం లేదు.'

హజ్రత్ మౌల్వీ గారు విని కనులు పైకి లేపి ఇట్లనిరి. "సరే". అనంతరం తమకు సంబంధించిన పనిలో నిమగ్నమైరి. అదే సం॥ ముహమ్మద్ ఉమర్ గారు ఉత్తీర్ణులై, డా॥ అయిరి. తరువాత ఏదో ఒక విధముగా ఈ విషయము నాకు చెప్పుటకు, ఏ ముఖముతో హాజరు కావాలని నా వద్దకు వచ్చిరి. సరే వెల్దాం పదా అని నేనన్నాను. కూర్చొనగానే ముహమ్మద్ ఉమర్ ఉత్తీర్ణులైనాడని అన్నాను. వారు రజియల్లాహు అన్‌హు వారినుద్దేశించి 'చూడుము నా శక్తిమంతుడైన దేవుని శక్తి ప్రదర్శనను' అని అనిరి. ***(హయాతె నూరుద్దీన్ పుట 432, 433)***

హజ్రత్ సయ్యదహ్ మెహెర్ ఆపా రజియల్లాహు అన్‌హు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ దుఆకు సంబంధించిన ఒక సంఘటనను ఇట్లు వ్రాసిరి. "ఈ దుఆల ఆమోద వ్యక్తి వైభవమును నిరూపించు మరో సంఘటన ఇదే కాలమునకు చెందినది. దేశ విభజన తరువాత క్లిష్ట పరిస్థితులు ఎదురైనవి. ఇస్లాం శత్రుత్వములో పట్టా పొందిన వారు విడిచిపెట్టేవారు కాదు. కేవలము అహ్మదియ్యత్ శత్రుత్వము వలన చి॥ గౌ॥ మియా నాసిర్ అహ్మద్ (రహ్మ), మిర్జా షరీఫ్ అహ్మద్ రజియల్లాహు అన్‌హును బంధించనైనది. వారు వ్యాకులతకు గురి కావడం సహజమైన విషయము. నా కుమారుడు, నా సోదరుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను నమ్మినందుకే బంధించబడినారను విషయములో వారు తృప్తి కలిగి యున్నారనుటలో సందేహము లేకుండెను. ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ధార్మిక నాయకులు. ధార్మిక మార్గములో పరీక్ష కూడ అనివార్యమే. ఇది ప్రవక్తృత్వ సాంప్రదాయము కూడ.

వేసవి రోజులలో, రబ్వా వేడి వాతావరణములో ఇషా సమయమున మేము రోజువారిగా వరండాలో కూర్చొనియుంటిమి. పై అంతస్తు అయినను వేడిలో తగ్గుదల లేకుండెను. రాత్రి భోజనము మేము కలిసే భుజించుచుంటిమి. అప్పుడు వారు వేడి ప్రతాపం, దాని వలన వ్యాకులతను వ్యక్తపరిచిరి. అనుకోకుండా నా నోట ఇట్లు వెలువడెను. 'మియా నాసిర్ గారు (హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ రహ్మహుల్లాహ్), మియా గారు (హజ్రత్ మిర్జా షరీఫ్ అహ్మద్ గారు రజియల్లాహు అన్‌హు) ఈ వేడిలో ఎలా యున్నారో ?అక్కడ (కారాగారములో) ఏ వసతులు యున్నాయో దేవునికే తెలుసు. సమాధానముగా వారిట్లనిరి. "అల్లాహ్ తఆలా వారిని కరుణించుగాక! వారి నేరము లేక పోవడమనే నేరములోనే బంధీలైరి. నా దేవునిపై నాకు పూర్తిగా నమ్మకము, విశ్వాసమున్నది. అతడు త్వరలోనే వారిని విడుదల చేయును."

ఆ తరువాత నేను చూచినదేమనగా వారి ముఖ రంగు మారిపోయినది. వారు ఇషా ప్రార్థన కొరకు నిలబడిరి. రోధనతో కూడిన ఆ దృశ్యమును నేను మరచిపోలేను. అప్పుడు నా కనులు చూచిన దాని స్థితిని వ్రాయలేను. ఆ రోధనలో బాధ, వ్యాకులత కూడ యుండెను. అందులో విశ్వాసము, సంపూర్ణ నమ్మిక బహిర్గతము కూడ యుండెను. అందులో ప్రేమ, ఆప్యాయత స్థితులు కూడ యుండెను. ఇదే దృశ్యమును నేను తహజ్జుద్ సమయములో కూడ చూచినాను. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు దుఆలను గట్టి శబ్దముతో, ఎంతో నిరాడంబరత, రోధనతో యాచించుచుండిరి. వారి దుఆల రాత్రి మౌనములో ఎంత గట్టిగా యుండెననగా ఈ శబ్దమును మా ఇంటి చుట్టు ప్రక్కల పిల్లల గృహాలకు తప్పక చేరినది కావచ్చు.

పొద్దెక్కిన తరువాత తపాలా సమయము కాగానే అందినమొదటి టెలిగ్రామ్ హజ్రత్ మయా గారు, చి॥ నాసిర్ అహ్మద్ గారు విడుదలైనారను శుభవార్తతో వచ్చెను. ఎంత తొందరగా నా దేవుడు దుఆ ఆమోద సంకేతమును చూపెను. అల్‌హందులిల్లాహ్."

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ బహాయీలను ఉద్దేశించి ఇట్లనిరి. "బహాయీల నాయకుడు పవిత్ర ఖుర్‌ఆన్‌ను రద్దు చేసినచో నాతో దుఆల ఆమోద పోటీలో పాల్గొనుటకు సిద్ధముగా యున్నచో మైదానములో రావచ్చును. ఈ పోటీలో అల్లాహ్ తఆలా నా దుఆను వినునని అల్లాహ్ తఆలా నిరూపించును. ఎందుకనగా నేను నిజమైన, సజీవమైన ఇస్లాం ధర్మమును పాటించుచున్నాను."

**(అల్‌ఫుర్ఖాన్ రబ్వా మార్చి 1968 పుట 2)**

కాని నేటి వరకు బహాయి నాయకునికి మైదానములో వచ్చే ధైర్యము కలుగలేదు. **(రాబోవు సంచికలో)**

EDITOR
SYED RASOOL NIYAZ
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
The Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 2. Thursday, 07 DEC 2017 Issue No. 49

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com

ANNUAL SUBSCRIPTION:Rs.300/- (Per Issue: 6/- ) (WEIGHT: 20-50, grms / issue)

# దుఆల ఆమోద రూపంలో దైవ ఉనికి

## ఉపన్యాసము : వార్షిక బహిరంగ సభ ఖాదియాన్

ఉపన్యాసకులు:

**జహీర్ అహ్మద్ ఖాదిమ్** –( ఎడీష్నల్ నాజిర్ దావతె ఇలల్లాహ్ దక్షిణ భారత్, ఖాదియాన్)

అనువాదము: నన్ను గూర్చి నా దాసులు నిన్ను ప్రశ్నించునప్పుడు నిశ్చయముగా నేను సమీపముననే వుందును. నన్ను పిలుచుచు ప్రార్ధించు వాని ప్రార్ధనకు నేను సమాధానమిత్తును. కనుక వారు సన్మార్గమునవలంభించుటకు సావధానులై నా ఆదేశమును వినవలయును. నా యందు విశ్వాసముంచవలయును.

**(అల్ బఖరహ్ :187)**

---

తన ఉనికికి శక్తితో సత్య నిదర్శనమిచ్చును. ఆ అదృశ్య దర్శనమిదే.

---

నేను తప్పక చేయుదునని ఏ విషయమును అనునో ఆ విషయము తప్పక జరుగును. ఇదే దైవ ఉనికి.

తన ఉనికిలో సంపూర్ణమే కాక, ప్రశంసించదగ్గ, సజీవ, సాటి లేని దేవుని ముఖమును చూపుట ప్రపంచముపై పవిత్ర ఖుర్ఆన్ గొప్ప ఉపకారము. ఆ సత్యమైన దేవుడు తన ముఖమును సంపూర్ణ వైభవము, సౌందర్యమును ప్రత్యక్షపరచుటకు ప్రవక్తల నాయకులు, హజ్రత్ ఖాతమున్నబియ్యీన్ సల్లల్లాహు అలైహి వసల్లంను ప్రపంచములో పంపెను. వారు దైవ లక్షణముల సంపూర్ణ మెరుపు, అందమును తమ ఉనికి దర్పణములో కేంద్రీకరించి ప్రపంచమంతటా వ్యాపింపజేసిరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దైవ లక్షణముల పరిపూర్ణ చిత్రముగా యుండిరని వారి అనుచరులు నిర్మొహమాటంగా అగీకరించిరి.

గౌ॥ పాఠకులారా! ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి ప్రకారము ఇమామ్ మహ్దీ, మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను నమ్మే, గుర్తించే అనుగ్రహము కల్పించుట మన అహ్మదీయులపై అల్లాహ్ తఆలా ఉపకారము. భవిష్యవాణి మేరకు వారి సల్లల్లాహు అలైహి వసల్లం సంపూర్ణ ప్రతిరూపము. వారు కూడ దైవ లక్షణములను తమ యజమాని, విధేయతార్హులు సయ్యద్నా ముహమ్మద్ అరబి సల్లల్లాహు అలైహి వసల్లం సంపూర్ణ అనుసరణలో పూర్తిగా తమ ఉనికిలో ఇమిడించుకొనిరి. ప్రపంచానికి దాని ప్రభావములను కూడ చూపెను. దుఆల ఆమోదము పేరున దైవ ఉనికి సాక్ష్యము గురించి ఇతరుల విషయము అటుంచినచో స్వయముగా ముస్లిములనబడే విద్యావంతులు కూడ ఆధునిక విద్య తళుకు బెళుకుతో ప్రభావితమై దుఆ ఆమోదముల పేరున అల్లాహ్ తఆలా గొప్ప ప్రభావితములను తిరస్కరించిరి. హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గొప్ప ఉపకారము ప్రపంచముపై కూడ యున్నది. దైవ ఉనికి సజీవ సాక్ష్యము పేరున ప్రపంచానికి దుఆల ఆమోద తత్వము నేర్పిరి. అలీ ఘడ్ ముస్లిం విశ్వవిద్యాలయ వ్యవస్థాపకులు సయ్యద్ అహ్మద్ గారు ఐరోపా నాస్తిక తత్వజ్ఞానులతో ప్రభావితమై దుఆ ఆమోద వాస్తవికత అర్ధములు, భావలమును తిరస్కరించిరి. వారినుద్దేశించి దుఆ తత్వజ్ఞానమును ఇట్లు వివరించిరి.

“దుఆ వాస్తవమేమనగా ఇదొక సత్పురుషుడు, అతని పోషకునిలో ఒక ఆకర్షణీయ బంధము. అనగా మొదట కరుణ దాసున్ని తన వైపు ఆకర్షించును. అనంతరం దాసుని సత్య ప్రయత్నముల ఆకర్షణముల వలన అల్లాహ్ తఆలా అతనికి దగ్గరగును. దుఆ స్థితిలో ఆ బంధము ఒక ప్రత్యేక స్థానమునకు చేరుకొని తన ప్రత్యేక విచిత్రములను కలిగించుకొనును. ఎప్పుడైనా దాసుడు క్లిష్ట స్థితిలో పడినప్పుడు దేవుని వైపు పూర్తి నమ్మకము, పూర్తి ఆశ, పూర్తి ప్రేమ, పూర్తి విశ్వసనీయత, పూర్తి ధైర్యముతో మోకరిల్లును. ఎంతో ఉత్తమ దశలో జాగరూకుడై నిర్లక్ష్య ముసుగులను తొలగించుకుంటూ విశ్వసనీయత మైదానములలో చాలా ముందుకు వచ్చును. ముందట దైవ ఆస్థానము యున్నట్లు చూడును. అతనికి ఎవరు భాగస్వాములు లేరు. అప్పుడు అతని ఆత్మ అతనిపై తల వంచును. అతనిలో పెట్టబడిన ఆకర్షణీయ శక్తి దైవ ఉపకారములను తన వైపు ఆకర్షించును. ఆ దుఆ ప్రభావము బాహ్య కారణములపై వేయును. ఈ ఉద్దేశము పూర్తి అగుటకు అనివార్యమైన కారణములన్నియు ఏర్పడును.”

**(బరకాతుద్దుఆ)**

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దుఆల ఆమోద మహిమ గురించి వారిట్లు ఉపదేశించిరి.

“అరేబియా ఎడారుల్లో ఒక విచిత్ర సంఘటన జరిగింది. వందల, వేల సంఖ్యలో మృతులు తిరిగి కొన్ని రోజులలోనే పునర్జీవితులైనారు. తరతరాల నుంచి అవినీతి పరులైన వారికి దివ్యమైన రూపం లభించింది. అంధులు తిరిగి చూడగలిగినారు. మూగవారి నాలుకల నుంచి దైవజ్ఞానం వెలువడింది. ప్రపంచంలో ఇలాంటి విప్లవాన్ని ఇంత వరకు ఏ కన్నూ చూడలేదు. ఏ చెవి వినలేదు. ఈ విచిత్రం మీకు తెలుసునా? ఇదంతా కటిక చీకటిలో ఒకడు చేసిన ప్రార్ధనల వల్ల జరిగింది. అతడు సంపూర్ణముగా దేవుని ధ్యానంలో నిమగ్నుడై ప్రపంచంలో ఒక మహా విప్లవాన్ని తెచ్చి, ఒక నిరక్షరుడు, నిస్సహాయుడు అయిన వ్యక్తికి ఈ అద్భుత చర్య అసాధ్యమైనను అతడు దీన్ని సాధించినాడు. --- (ఓ అల్లాహ్! అతనికి శాంతిని, ఆశీస్సులు ప్రసాదించు, వారి సంతానమును అనుగ్రహించు.) దుఆల ప్రభావ నీరు, నిప్పు ప్రభావము కంటే అధికమని నేను స్వంత అనుభవముతో చెప్పుచున్నాను. స్వభావ పరంపరలో దుఆ కంటే గొప్ప ప్రభావము మరొక దానిలో లేదు.”

**(బరకాతుద్దుఆ)**

గౌ॥ పాఠకులారా! నేను నా ఉపన్యాస ఆరంభములో చదివిన సూక్తిలో దుఆల ఆమోద సూచనతో అల్లాహ్ తఆలా తన ఉనికి సాక్ష్యమును ఇచ్చెను. పవిత్ర ఖుర్ఆన్ కూడ సందేశహరుల దుఆల ఆమోద సంకేతములతో నిండియున్నది. ఈ పరంపర హజ్రత్ ఆదమ్ అలైహిస్సలాం నుండి ప్రారంభమై సయ్యద్నా హజ్రత్ రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వరకు కొనసాగినది.

హజ్రత్ ఇబ్రాహీమ్ అలైహిస్సలాంను అల్లాహ్ తఆలా --- (నేను నిన్ను ఇమామ్ చేయుచున్నాను) అని అన్నప్పుడు --- (నా సంతానములో నుండి కూడ) అనిరి. అల్లాహ్ తఆలా ---(నా వాగ్దానము క్రూరులకు లభించదని) అనెను. అల్లాహ్ తఆలా వారి దుఆలను ఎంత గొప్పగా పూర్తి చేసెననగా వారి సంతానములో వరుసగా సందేశహరుల పరంపరను కొనసాగించెను. తుదకు వారి దుఆల ఫలిత రూపంలో అల్లాహ్ తఆలా

( 10 వ పేజిలో చదువుము)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz